

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 225 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం 12, జూలై 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్






# జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 225 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం 12, జూలై 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్



# పరస్పర అభియోగాలతో ప్రజలకు ఒరిగేదేంది



ప్రజా సేవను మరిచిన నాయకులు ఆధిపత్యం రాజకీయాలు చేస్తున్నారు
ఉద్యమ చరిత్ర కలిగిన పోరుగడ్డ రాజకీయ రొంపులో నలిగిపోతుంది
జెండా మోసిన కార్యకర్తలను జెర్రైన పట్టించుకోకుండా నకిలీ గాళ్ళతో వేధింపులకు గురించేయిస్తున్నారు
కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కాంగ్రెస్ కార్యకర్తలపై కాస్తైనా ప్రేమలేదని క్షేత్ర స్థాయి విమర్శలు వస్తున్నాయి
కాంగ్రెస్ నాయకుల కుమ్ములాటలకు కారణాలు ఏమిటి
ప్రజపాలనను అభాసుపాలు చేస్తున్న ఓరుగల్లు కాంగ్రెస్ నేతలు
అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని ప్రజలకు న్యాయం చేస్తున్నారా.... నట్టేట ముంచుతున్నారా..... తెల్చుకోండి
అధికారులపై ఒత్తిళ్లలో కేంద్ర బిందువుగా మారిన ఓరుగల్లు రాజకీయాలు
భూ కబ్జాలలో తెలుగు రాష్టలలోనే ఓరుగల్లు నంబర్ వన్గా మారిందా?
ఓరుగల్లు సుందరికరణ పేరు మీద ప్రజా సొమ్మును దోచుకుంటున్నది ఎవరు
ఉద్యమ గడ్డను ఊపిరాడనివ్వని నేతల స్వార్థం : డాక్టర్ బరిగెల శివ







**హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)**
చారిత్రాత్మక ఉద్యమ నేపథ్యం కలిగిన ఓరుగల్లు ప్రాంతాన్ని రాజకీయ రొంపిలో దింపి అవమాన పరుస్తున్నారని డాక్టర్ బరిగెల శివ ఆవేదన వ్యక్తం చేశారు.నాయకుల కుమ్మలాటలతో ప్రజల మనోభావాలు పూర్తిగా దెబ్బతింటున్నాయని అన్నారు.ప్రజా పాలనలో ఉమ్మడి వరంగల్ ప్రాంతానికి సీఎం రేవంత్ రెడ్డి సుమారుగా 5000 కోట్ల రూపాయల నిధులను అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు కోసం కేటాయించి తన ఉదాహరణ చాటుకుంటే నాయకుల వర్గపోరు మధ్య అభివృద్ధికి ఆటంకాలు కలుగుతున్నాయన్నారు.కాంగ్రెస్ నేతల పరస్పర ఘాటు వ్యాఖ్యాల పదజాలాలతో ప్రజా పాలనకు తలవొంపులు తెస్తున్నారన్నారు. 2023 ఎన్నికలలో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతునిచ్చి అత్యధిక స్థానాలను గెలిపించి గౌరవనివ్వగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఓరుగల్లు రాజకీయంలో ఒక్కసారిగా పెను

- మిగతా 2లో..



**డాక్టర్ బరిగెల శివ**
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

## ప్రశాంతవాతావరణంలో బోనాలు

ఉజ్జయిని బోనాలపై తలసాని సమీక్ష
13న సిఎం రేంవత్ రెడ్డి ప్రత్యేక పూజలు



2

ఆదివారం జరిగే ఉజ్జయిని మహంకాళి బోనాలకు వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. భక్తులు కూడా సహకరించి బోనాలను ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. శుక్రవారం మహంకాళి ఆలయ పరిసరాల్లో వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు. అమ్మవారికి ఒడి బియ్యం పోసేందుకు మహిళలు పెద్ద సంఖ్యలో రావడంతో ఆలయ పరిసరాలు కోలాహలంగా మారాయి.
హైదరాబాద్,జులై 11(జై భీమ్ న్యూస్)

## బిసి రిజర్వషన్లతో నీకేం సంబంధం

నీవెందుకు రంగులు పూసుకుంటున్నావు
కవిత ప్రకటనలపై పిసిసి చీఫ్ ఎద్దేవా

2



## బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ ప్రకటన

రైల్‌రోకో వాయిదా వేస్తున్నట్లు కవిత వెల్లడి

3

## యూనివర్సిటీల్లో పెత్తనానికి కేంద్రం యత్నం

రోహిత వేములను అడ్డుకున్న వారికి అందలం
బెదరింపులకు పాల్పడ్డ రామచంద్రరావుకు బిజెపి పదివి
దళితులు, ఆదివాసీలను అణగదొక్కేవారికి పదవులు
ఢిల్లీలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క

3



## వైసిపినేత, ఉప సర్పంచ్ హత్య

శ్రీకాకుళం,జులై11(జై భీమ్ న్యూస్):
శ్రీకాకుళం జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. ఎచ్చెర్ల మండలం ఫరీద్ పేట గ్రామానికి చెందిన వైసీపీ నేత, ఉప సర్పంచ్ సత్తారు గోపి దారుణ హత్యకు గిరయ్యాది. కోయిరాల జంక్షన్ సమీపంలో గుర్తు తెలియని దుండగులు కొందరు గోపిపై రాడ్లు, కత్తులతో దాడి చేసి హత్య చేశారు. తల, మెడపై తీవ్ర గాయాలు కావడంతో గోపి అక్కడిక్కడే మృతి చెందాడు. రక్తపు మడుగులో పడిఉన్న గోపి మృతదేహం వద్ద కుటు-ంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. బైక్‌పై వెళ్తుండగా గోపిపై ఏడుగురు వ్యక్తుల దాడి చేసినట్లు- తెలుస్తోంది. సత్తారు గోపి దారుణ హత్య నేపథ్యంలో జాతీయ రహదారిపై బంధువుల ఆందోళనకు దిగారు. దాంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. సత్తారు గోపి హత్యపై కేసు నమోదు చేశారు. ఎంపీపీ మగతలవలస చిరంజీవి అనుచరుడే సత్తార్ గోపి. ఈ హత్యపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# పరస్పర అభియోగాలతో ప్రజలకు ఒరిగేదేంది

మొదటి పేజీ తరువాయి

మార్పులు సంభవించాయన్నారు.హఠాత్ పరిణామంలో భాగంగా ఉన్నపలంగా ఇతర పార్టీల నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరి రియల్ ఎస్టేట్ వ్యాపారాలు కొనసాగిస్తుండడం వల్ల రాజకీయ నేతల మధ్య వర్గ విభేదాలు క్షేత్రస్థాయిలో పెరిగిపోయాయని ప్రజలు భావిస్తున్నారన్నారు.అత్యంత రాజకీయ పరిణితి,అనుభవం కలిగిన కీలక నేతలు వరంగల్ ప్రాంతాన్ని పాలిస్తూ ఉండగా అభివృద్ధి మాత్రం అంతంత మాత్రమే కొనసాగుతూ ఉండడం ప్రజలు ఏమాత్రం జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. పైగా రాజకీయ స్వలాభం కోసం అక్రమంగా సంపాదించుకున్న ఆస్తులను కాపాడుకోవడం కోసం రాజకీయ సంక్షోభాన్ని సృష్టించే విధంగా పావులు కదుపుతున్న రెండవ క్యాడర్ నాయకులంతా ఇతర పార్టీల నుండి చేరి కాంగ్రెస్ పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారన్నారు.కాంగ్రెస్ పార్టీకి నిజమైన కార్యకర్తలుగా అత్యధిక స్థాయిలో కష్టపడిన సామాన్య కార్యకర్తలు అంతా బిక్కు బిక్కుమంటూ బతుకుతున్నారే తప్ప అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ద్వారా లబ్ది పొందలేకపోతున్నారన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి మొండి పట్టుతో రాష్ట్ర నిధులను వరంగల్ జిల్లాకు తీసుకురావడం కోసం ప్రయాస పడుతున్నట్లుగా ప్రజలు భావిస్తున్నప్పటికిని వరంగల్ జిల్లాలోని నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకు తీవ్రమైన అన్యాయం జరగడాన్ని ఇన్చార్జి మంత్రి పసగట్టలేకపోతున్నారని కరుడుగట్టిన కాంగ్రెస్ కార్యకర్తలు వాపోతున్నారన్నారు.ఉద్యమాలకు పెట్టింది పేరుగా సాంస్కృతిక కళా రంగానికి వన్నెతెచ్చిన నేల ఓరుగల్లులో రాజకీయ వేడి దినదినం పెరిగిపోతుండడం ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు.సొంతగూటి నేతలే ఒకరిపై మరొకరు అవాకులు చేవాకులు పేల్చుకుంటుండడం ప్రజలకు ఏం సమాధానం ఇస్తారని కార్యకర్తలు సూటిగా అడుగుతున్నారన్నారు.కాంట్రాక్టుల పద్ధతి రూపంలో జరుగుతున్న అభివృద్ధి మినహా సామాన్య ప్రజలకు జరుగుతున్న లబ్ధి ఏమిటో నాయకులకే స్పష్టం లేదన్నారు.నాయకుల చుట్టూ తిరుగుతున్న భూ కబ్జాదారుల కోసం అన్ని శాఖల ఉన్నతాధికారులపై విపరీతమైన ఒత్తిడిని తీసుకొస్తున్నారని కొన్ని శాఖలలో కేవలం భూకబ్జాదారులను కాపాడడం కోసమే అధికారులను తెప్పించుకొని కొనసాగించుకుంటున్నట్లు ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు.రాష్ట్రమంతా ప్రజా పాలన సాగుతుంటే ఉమ్మడి వరంగల్ జిల్లాలో వర్గపోరు పాలన సాగుతుందన్నారు.ప్రజల మనోభావాలకు అనుగుణంగా పనిచేయాల్సిన నేతలంతా స్వార్థం ముంగిట సలాం కొడుతున్నారే తప్ప నాయకులను నమ్మిన సామాన్యులకు ఏమాత్రం న్యాయం చేయలేకపోతున్నారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు అవుతున్న నేతలంతా కోటి మంది మహిళలను కోటేశ్వరులను చేస్తామంటూ ప్రచారాలు చేస్తున్నారే తప్ప వడ్డీ లేని రుణాలు ఎప్పుడు ఇస్తారో స్పష్టంగా తెలపడం లేదన్నారు.ముఖ్యమంత్రి కున్న ఆలోచనలో ఐదు శాతం కూడా వరంగల్ ప్రాంత నాయకులకు లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.ప్రస్తుతం వరంగల్ లో కొనసాగుతున్న స్వార్థపూరిత రాజకీయాల వల్ల నాయకులకే లాభం జరుగుతుంది తప్ప ప్రజలకు ఏమాత్రం న్యాయం జరగడం లేదన్నారు.ఓడిపోయిన ప్రతిపక్ష నేతలను చీటికిమాటికి తిట్టడం వాళ్ళపై దుమ్మెత్తి పోయడం మినహాయిస్తే సామాన్య ప్రజలకు గణాంకాల రూపంలో జరుగుతున్న అభివృద్ధి ఏమిటో నాయకులు తెలుపలేకపోతున్నారన్నారు.రొటీన్ గా జరుగుతున్న కార్యక్రమాలకు హాజరవుతూ సామాన్యులను కలవనీకే తెగ ఇబ్బందులు పడుతున్న వరంగల్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ నాయకులు వరంగల్ ప్రాంతం మట్టుకు ప్రజా పాలన పదం తొలగించి స్వార్ధ పాలననే నామకరణం చేసుకుంటే బాగుంటుందని ప్రజలు తీవ్ర స్వరంతో హెచ్చరిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ హయంలో తొలగించబడిన చారిత్రాత్మక సెంట్రల్ జైలు నిర్మాణం ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఇప్పటికీ శంకుస్థాపన చేయబడకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా విచ్చలవిడిగా పెరిగిపోయిన వ్యాపార సంస్థలలో కార్మికులను విపరీతంగా ఇబ్బందులకు గురి చేస్తున్న మాట వాస్తవం కాదా అంటూ దానిని రాజకీయ నాయకులు పట్టించుకోకపోవడం సరికాదన్నారు.కాకతీయ విశ్వవిద్యాలయానికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చిన నాయకులు డిపిఆర్ ప్రబోజల్స్ సందర్భంలో సమావేశం ఏర్పాటు చేసి పత్తా లేకుండా పోయారన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఒక్కరే భూభారతి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించే క్రమంలో జిల్లా కలెక్టర్ల యంత్రంగాలతో రెవెన్యూ అధికారులను ఎప్పటికప్పుడు ఆయత్త పరుస్తూ కష్టపడుతుంటే స్థానిక నాయకులు మాత్రం సంబరాలకు ఎగబడుతున్నారన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రాంతంలో విద్య వైద్యం ఉపాధి పూర్తిగా కుంటుపడిందని భూకబ్జాలు మాఫియా అడ్డాలు ఉద్యమ నేతల అణిచివేతలు అక్రమ కేసుల పరంపర విపరీతంగా పెరిగిపోతున్నాయని దానికారణం వల్లనే ప్రజలు మానసిక వేదనలు ఎదుర్కొంటున్నారన్నారు.గడిచిన 10 సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో విపరీతమైన భూకబ్జాలు కొనసాగించిన ల్యాండ్ బ్రోకర్ గాళ్లంతా మూకుమ్మడిగా వరంగల్ జిల్లా నాయకుల దగ్గర ప్రధాన ద్వితీయ శ్రేణులలో ముఖ్యులుగా నిలుస్తూ 30 నుండి 40 సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీని అంటిపెట్టుకున్న కార్యకర్తలను గతంలో మాదిరిగానే చిత్రవధకు గురి చేస్తున్నారన్నారు.నిజమైన జీఆర్ఎస్ కార్యకర్తలు నేటికీ పార్టీలు మారలేదన్నారు.అవసరాల కోసం అక్కర్ల కోసం వ్యాపారాల కోసం అక్రమ సొమ్ము సంపాదన కోసం అవినీతి సొమ్మును కాపాడుకోవడం కోసం రాజకీయ స్వార్ధపు బుద్ధిని పెంపొందించుకోవడం కోసం అధికార దాహార్తిని తీర్చుకోవడం కోసం కుటుంబాల నేపథ్యపు రాజకీయాలను పెంపొందించుకోవడం కోసం ప్రజల మనోభావాలను పూర్తిగా దెబ్బతీయడం కోసం ప్రస్తుత నేతలంతా పాకులాడుతున్నరే తప్ప స్వచ్ఛమైన రాజకీయాలకు తావివ్వడం లేదన్నారు.కొన్నిచోట్లలోనైతే రాజకీయ అభివృద్ధి పనుల్లో లబ్ధి పొందుతున్న వాటల్లో గలిబిలి జరుగుతున్నందునే నాయకుల మధ్య మనస్పార్థాలు పెరిగిపోతున్నాయని వరంగల్ ప్రజలు తీవ్రంగా చర్చించుకుంటున్నారన్నారు.మహానగరపాలక సంస్థను,కుడా సంస్థను అడ్డం పెట్టుకొని తెలంగాణ రాష్ట్రంలోనే భూ వ్యాపారాలను,భూకబ్జాలను పెంచి పోషిస్తున్న ప్రాంతంగా ఉమ్మడి వరంగల్ జిల్లాను తయారు చేస్తున్నారన్నారు.ఒకప్పటి వరంగల్ చారిత్రాత్మకతను వర్ణించడానికి కవులకు కళాకారులకు కలాన్ని నమ్ముకుని బ్రతుకుతున్న పాత్రికేయులకే సరియైన అవగాహన తెచ్చుకో లేనంతగా ప్రాంత విలువలు ప్రబలించబడినాయన్నారు.ఎంజీఎం ఆస్పత్రి పరిస్థితులు చూస్తుంటే నాయకుల అభివృద్ధి ఎంత గొప్పగా క్షీణించిపోతుందో పేద ప్రజలు గుండెలు బాదుకుంటూ తెలుపుతున్నారన్నారు.నాయకులంతా హైదరాబాదులో మకాం వేస్తుండడం ఆనవాయితీగా పెట్టుకొని ప్రజల మధ్య సేవ చేయాల్సిన పరిస్థితులను తార్మారు చేస్తున్నారన్నారు.రానున్న పంచాయితీ ఎన్నికలలో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని కాంగ్రెస్ నాయకులు ప్రచారాలు కొనసాగిస్తుంటే లోలోపల ప్రజలంతా కాంగ్రెస్ పార్టీని ఓడించడానికి అవకాశం కోసం ఎదురుచూస్తున్నట్లుగా తీవ్రమైన కసితో ఉంటున్నట్లు పల్లె ప్రాంతాల ప్రజలు గలమెత్తి చెబుతున్నారన్నారు.సొంత కాంగ్రెస్ కార్యకర్తలను ఆదుకోలేని కాంగ్రెస్ నేతలు ప్రజలకు ఏ విధంగా సేవ చేస్తారో ఇప్పటికీ స్పష్టత రాకపోతే గెలిసెందుకంటూ కార్యకర్తలు తీవ్రంగా విమర్శిస్తున్నారన్నారు.ప్రతి నియోజకవర్గంలో కార్యకర్తల మనోభావాలకు రాజకీయ నాయకులు మంత్రులు ఏ విధంగా పనిచేస్తున్నారో నాయకులు కొనసాగిస్తున్న సోషల్ మీడియా గ్రూపులలో నాయకుల విశ్వాసం కార్యకర్తలు ప్రజల పట్ల ఏ విధంగా ఉందో బలనిరూపణ తెలుసుకునే విధంగా ఓటింగ్ నిర్వహిస్తే నాయకుల బండారం బయటపడుతుందన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లా రూపురేఖలను ఉన్నత స్థాయిలో అభివృద్ధిపరిచి దేశస్థాయికి చేరువయ్యే విధంగా మార్పు చెందించాలని ఒకవైపు సీఎం రేవంత్ రెడ్డి మరోవైపు ఇన్చార్జి మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి అధిక సంఖ్యలో నిధులు మంజూరు చేస్తుంటే అభివృద్ధి పనుల పేరు మీద నిధులు తెప్పించుకుంటున్న నాయకులు అసలు ప్రజా సంక్షేమాన్ని పక్కనపెట్టి కాంట్రాక్టు సంక్షేమాన్ని అభివృద్ధి పరుస్తున్నారన్నారు.జిల్లా కలెక్టర్లు మున్సిపల్ కమిషనర్ పోలీస్ కమిషనర్ లాంటి నాయకులు ప్రజల మధ్యలో ఉండి సేవ చేస్తుంటే వరంగల్ జిల్లా నాయకులంతా సచివాలయం చుట్టూ సంచుల ముతాల వ్యాపారాల కోసం చెక్కర్లు కొడుతున్నారని ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారన్నారు.వాడివేడిగా సాగుతున్న రాజకీయ నేతల మధ్యనున్న అంతర్యుద్ధ పోరాటాలు ఢిల్లీ పెద్దల దాకా చేరడంతో పాటు స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి ఇరువర్గాలను హెచ్చరించే స్థాయికి చేరాయన్నారు.అబద్దాలతో రాజకీయాలు కొనసాగిస్తున్న నేతలంతా ఎవరికి సమాధానం చెప్పకపోయినా మనస్సాక్షికి సమాధానం చెప్పుకోవాలని సూచించారు.చివరకు సన్మార్గంలో నడవాల్సిన యువత దారి తప్పుతుండడం నాయకుల పుణ్యమేనని ప్రజలు వాపోతున్నారన్నారు.రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాలపై రసాభాస కొనసాగుతూ ఉండడం రాష్ట్ర ప్రజలు,ముమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు అవమానంగా ఫీలవుతున్నారన్నారు.ప్రజల అభివృద్ధి ఏమో గాని నాయకుల ఆస్తులు మాత్రం లెక్కలేనంతగా పెరిగిపోతున్నాయన్నారు.వరంగల్ రాజకీయాలను తలుచుకుంటుంటే ప్రజాసేవ పేరుమీదుగా పాలిస్తున్న నాయకులూ ఒంటెద్దుపోకడలు కాంగ్రెస్ పార్టీని దిగజార్చే విధంగా ఉన్నాయని ప్రజలంతాపెద్ద ఎత్తున విమర్శలు గుప్పిస్తున్నారన్నారు.నాయకుల మధ్య పంచాయతీ ఏమోగానీ ప్రజలకు ఇబ్బందులు మాత్రం తప్పడం లేదన్నారు.

# ప్రశాంతవాతావరణంలో బోనాలు





### ఉజ్జయిని బోనాలపై తలసాని సమీక్ష
### 13న సిఎం రేంవత్ రెడ్డి ప్రత్యేక పూజలు

**హైదరాబాద్,జులై 11(జై భీమ్ న్యూస్):**

ఆదివారం జరిగే ఉజ్జయిని మహంకాళి బోనాలకు వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. భక్తులు కూడా సహకరించి బోనాలను ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. శుక్రవారం మహంకాళి ఆలయ పరిసరాల్లో వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు. అమ్మవారికి ఒడి బియ్యం పోసేందుకు మహిళలు పెద్ద సంఖ్యలో రావడంతో ఆలయ పరిసరాలు కోలాహలంగా మారాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని మీడియాతో మాట్లాడుతూ.. బోనాల ఉత్సవాలు మన అందరి పండుగ. గొప్పగా చేసుకుందాం. బోనాల సందర్భంగా ఎంతో చరిత్ర కలిగిన మహంకాళి అమ్మవారి దర్శనం, బోనాలు సమర్పించేందుకు వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తులు వస్తారు. వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటు-న్నాం. 13న తెల్లవారుమున 3 గంటల నుంచే బోనాలు సమర్పించేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు- చేశాం. భక్తులు క్యూ లైన్‌లలో ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకున్నాం. శాంతి భద్రతల పర్యవేక్షణలో భాగంగా సీసీ కెమెరాలను ఏర్పాటు- చేయడమే కాకుండా, వివిధ ప్రాంతాల నుంచి అదనపు పోలీసు బలగాలను రప్పిస్తున్నాం. భక్తులకు తాగునీరు అందించేందుకు జీహెచ్ఎంసీ వాటర్ వర్క్స్ అధికారులు ఏర్పాట్లు- చేస్తున్నారని చెప్పారు. ఉజ్జయిని మహాకాళి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో ఆమె పాల్గొన్నారు. బోనాల ఏర్పాట్లను పరిశీలించేందుకు వచ్చిన తలసాని.. మాజీ ఎమ్మెల్యే ప్రసూనతో మాట్లాడారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పటి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ కాసేపు సరదాగా మాట్లాడారు. సికింద్రాబాద్ మహంకాళి బోనాల జాతరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు పోలీసులు. జులై 13 నుంచి 15 వరకు సికింద్రాబాద్ మహంకాళి ఆలయ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. వాహనదారులందరూ పోలీసులకు సహకరించాలని కోరారు ట్రాఫిక్ పోలీసులు. ట్రాఫిక్ పోలీసులు సూచించిన మార్గంలోనే వాహనదారులు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు పోలీసులు. జులై 13న సీఎం రేవంత్ రెడ్డి మహంకాళి అమ్మవారికి బోనం సమర్పిస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. ఈ మేరకు ప్రభుత్వం పక్షాన జిల్లా కలెక్టర్,దేవాదాయ శాఖ,పోలీస్ , జీహెచ్ ఎంసీ అధికారులు అన్ని ఏర్పాట్లు- పూర్తి చేశారు. ప్రభుత్వం ఎన్ని ఏర్పాట్లు- చేసిన ప్రజల సహకారం అవసరమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఎటువంటి అసౌకర్యం కలగకుండా భక్తులకు ఏర్పాట్లు- చేశామన్నారు. లష్కర్ బోనాలు చారిత్రాత్మక మైనవని చెప్పారు. ప్రజల మంచికొరకు అమ్మవారి ఆశీర్వాదం ఉండాలన్నారు. తెలంగాణ వ్యాప్తంగా బోనాల పండగ సందడి కొనసాగుతోంది..రాష్ట్ర వ్యాప్తంగా బోనాల పండుగ వైభవంగా జరుపుకుంటారు. ముఖ్యంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో బోనాల పండగ తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా జరుపుకుంటారు. నెలరోజుల పాటు- జరిగే ఈ ఉత్సవాలతో నగరంలో అధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంటు-ంది. గోల్కొండ, లాల్ దర్వాజ, ఉజ్జయిని అమ్మవారి బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఈ క్రమంలో ఆదివారం జులై 13 నుంచి 15 వరకు సికింద్రాబాద్ పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలతో పాటు- వైన్స్ లు కూడా క్లోజ్ చేయాలని ఆదేశించారు.

# రాష్ట్రంలో రైతులను పట్టించుకోని ప్రభుత్వం

### దయనీయంగా ఉన్నా అండగా నిలవని కూటమి
### గొప్ప.. ఊరు దిబ్బ అన్నట్లుగా వ్యవహారం
### జగన్పరామర్శలకు వెళితే తట్టుకోలేని పెద్దలు
### మాజీమంత్రి, వైకాపానేత పేర్నినాని విమర్శలు

**అమరావతి,జులై11(జై భీమ్ న్యూస్):**

రాష్ట్రంలో రైతులను కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, గిట్టుబాటు ఇవ్వడం లేదని వైసీపీనేత మాజీమంత్రి పేర్ని నాని మండిపడ్డారు. ఏపీలో రైతుల పరిస్థితులు దయనీయంగా ఉండటం సమాజానికి విచారకరం అన్నారు. రైతుల వద్దకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ వెళ్తే ఏడుస్తారు అని కూటమి ప్రభుత్వంను విమర్శించారు. ఏపీలో రైతుల పరిస్థితులు దయనీయంగా ఉండటం సమాజానికి విచారకరం అని పేర్కొన్నారు. పేరు గొప్ప.. ఊరు దిబ్బ అన్నట్లుగా కూటమి ప్రభుత్వ వ్యవహారం ఉందని ఎద్దేవా చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి జగన్ గారిని తిట్టడానికి తప్ప ఎక్కడైనా తిరిగారా? అని పేర్ని నాని ప్రశ్నించారు. శుక్రవారం అమరావతిలో మాజీమంత్రి పేర్ని నాని మీడియాతో మాట్లాడారు. ధాన్యం, పత్తి, మిర్చి, పొగాకు, కోకో.. తాజాగా మామిడి పంటలు పండుతున్న రైతుల కడగండ్లు ప్రభుత్వానికి కనిపించటం లేదు. పేరు గొప్ప.. ఊరు దిబ్బ అన్నట్లుగా కూటమి ప్రభుత్వ వ్యవహారం. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటే అర్థం ఏంటి?. ముందు నుంచి ఒకరు.. వెనుక నుంచి మరొకరు కోస్తారని అర్థమా?. రైతుల గోడు పట్టించుకునే నాథుడు లేడు. వ్యవసాయ శాఖ మంత్రి జగన్‌ను తిట్టడానికి తప్ప ఎక్కడైనా తిరిగారా?. హామీలు ఇచ్చిన మూడు పార్టీల్లో ఇద్దరు అవునంటారు.. మరొకరు తెలియదు అంటారు. వ్యవసాయ శాఖ మంత్రి రైతుల బాధలు పట్టించుకుంటు-న్నారా?. మిర్చి, పొగాకు రైతుల బాధలు చూడటానికి వెళ్తే సినిమా సెట్టింగుల యాత్రలు అంటారు. జగన్ వెళ్తుంటే విమర్శిస్తారు.. మీరు వెళ్ళి చూస్తుంటారు. మిర్చి యార్డు ఉన్న కేంద్ర మంత్రి రైతుల కోసం వెళ్లారా?. ఒక్క ఎమ్మెల్యే అయినా రైతుల కోసం వెళ్లారా?. మీరు పట్టించుకోరు, రైతులకు గిట్టు-బాటు- ఇవ్వరు.. జగన్ వెళ్తే ఏడుస్తారు' అని పేర్ని నాని మండిపడ్డారు. పొగాకు రైతుల కోసం జగన్ వెళ్తే ఒక 20 మంది పచ్చ మూకలను పంపిస్తారు. వాళ్లకు డబ్బులు ఇచ్చి పంపిస్తారు. మీ టీ-వీ డిబేట్లలో డబ్బులు ఇచ్చి జగన్‌ను తిట్టిస్తారు. జగన్‌ను తిట్టకుండా ఒక్క డిబేట్ ఉంటు-ందా?. మీరు వచ్చినప్పటి నుంచి చేసిందేమీ లేదు కాబట్టి.. జగన్‌ను తిట్టడమే పనిగా పెట్టు-కున్నారు. ఉదయం, సాయంత్రం మీ వ్యాపారం మొత్తం జగన్ మీదే కదా. ఇవాళ మామిడి రైతుల గురించి ఇష్టం వచ్చినట్లు- మాట్లాడుతున్నారు. జగన్ పర్యటనకు హెలెక్రాప్టర్కు పర్మిషన్ ఇవ్వరు. తప్పుడు మాటలు.. విష ప్రచారం.. అసత్యాలు మాట్లాడుతున్నారు. జగన్ బంగారుపాళ్యం వెళ్తున్నారని కేబినెట్లో తీర్మానం చేస్తారు. వీళ్లకు అబద్దాల ప్రచారం తప్ప మరొకటి లేదు. 9వ తేదీ జగన్ వెళ్ళగానే 260 కోట్లు- విడుదల చేశామన్నారు.. జీవో వచ్చిందా. ఎవరి-కై-నా సమాచారం ఉందా?. ఒక్క మామిడి రైతుకన్నా న్యాయం చేశారా. రైతు కష్టం గురించి తెలియని వాళ్ళు.. విచిత్రమైన వ్యవసాయ శాఖ మంత్రి 80 శాతం కొనేసాము అంటారు. మరో మంత్రి 90 శాతం కొన్నారని అంటారు.. ఎవరిది నిజం' అని పేర్ని నాని ఫైర్ అయ్యారు. జగన్ వెళ్తున్నారని.. వాడు, వీడు అంటున్నాడు. మిమ్మల్ని వాడు, వీడు అనలేమా. జగన్ ఎప్పుడు కూడా వాడు, వీడు అని శత్రువుల గురించి కూడా మాట్లాడరు. అమ్మఒడి అందరికీ వేశామని చెప్పారు.. లక్ష మందికి అయినా 13 వేలు పడ్డాయా. ఈ దిక్కుమాలిన ప్రభుత్వం దగ్గరి నుంచి ఎలా వంచించాలో నేర్చుకోవాలి. 6.50 లక్షల టన్నుల పంట పండింది. 80 శాతం కొన్నామని వ్యవసాయ శాఖ మంత్రి.. 90 శాతం కొన్నామని సివిల్ స్లపై మంత్రి చెబుతారు. కలెక్టర్ మాత్రం 67 శాతం అని చెప్పారు. ఒక్క రైతు దగ్గరకు వెళ్లని వ్యవసాయ మంత్రి 80 శాతం కొనేసామని చెప్పారు.. సివిల్ స్లపై మంత్రి 90 శాతం అంటారు. మీ అబద్ధాలకు పోయే కాలం రాదా. ఫైనాన్స్ కాన్కరెన్స్ లేకుండా జీవో ఫైల్ జెనరేట్ చేశారు. ఏమీ చేయకుండా మమ అనేశారు' అని పేర్ని నాని విమర్శించారు.

# బిసి రిజర్వేషన్లతో నీకేం సంబంధం

### నీవెందుకు రంగులు పూసుకుంటున్నావు
### కవిత ప్రకటనలపై పిసిసి చీఫ్ ఎద్దేవా

**హైదరాబాద్,జులై 11(జై భీమ్ న్యూస్):**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందని టీ-పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఈ నిర్ణయం వెనక ఖర్గే, రాహుల్‌గాంధీ ఆశయం ఉందని చెప్పారు. సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని మరోసారి నిరూపితమైందని చెప్పారు. బీసీల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ఎనలేని కృషి చేస్తోందని వివరించారు. అయితే బీసీ రిజర్వేషన్లకు భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవితకు ఏం సంబంధం అని ప్రశ్నించారు. మేం చేసిన దానికి ఆమె క్రెడిట్ తీసుకోవడమేంటని, కవితను చూసి జనాలు నవ్వుకుంటున్నారని అన్నారు. ఆమె ఉద్యమిస్తే మేం ఆర్డినెన్స్ తెచ్చామా అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ పదేళ్లు ఏం వెలగబెట్టారని ఆమె బీసీ పాట పాడుతున్నారు. బీసీ రిజర్వేషన్లు రాహుల్ అజెండా, రేవంత్ నిబద్ధత అని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. కవితకు రాజకీయంగా ఎక్కడా చోటు లేకపోవడంతో డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీసీలకు కాంగ్రెస్ మేలు చేస్తే కవిత ఎందుకు రంగులు పులుముకుంటుందని ప్రశ్నించారు. కవితకు, భవితకు సంబంధం లేదని అన్నారు. రాహుల్ గాంధీ ఆదేశం మేరకు రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్లను అమలు చేస్తున్నారని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీలను వంచించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లు తగ్గించిన ఘనత కేసీఆర్ దని అన్నార. కేసీఆర్ కూతురైన కవిత పండుగ చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. బీసీ నేతలు ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా ఇచ్చిన హామీని నిలబెట్టు-కుందని చెప్పారు. బీసీల విషయంలో చిత్తశుద్ధితో ముందుకు వెళ్తున్నట్టు- చెప్పారు.

# కొత్త పుంతలు తొక్కుతున్న ఆవిష్కరణలు

టోక్యో : ఆవిష్కరణలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. ఎప్పుడు ఎలాంటి ఆవిష్కరణలు వస్తాయో చెప్పలేని పరిస్థితి. ఎఐతో ప్రపంచం అంతా మారిందనుకుంటున్న వేళ అన్నింటా అద్భుతాలు ఆవిష్కృతం అవుతున్నాయి. బుల్లెట్ రైళ్లు, అత్యుత్తమ ఎయిర్‌పోర్టులు చూస్తున్నాం. రోబోలతో మొత్తం ప్రపంచ గతి మారుతోంది. వైద్యరంగంలోనూ ఆవిష్కరణలుకొత్త పుంతలు తొక్కిస్తున్నాయి. ఈ క్రమంలో అధునాతన సదుపాయాల్లో ముందుండే జపాన్ ఇప్పుడు మరో అద్భుతాన్ని ఆవిష్కరించింది. ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన ఇంటర్నెట్‌ను ఆ దేశ పరిశోధకులు అభివృద్ధి చేశారు. సెకనకు 1.02 పెటాబిట్స్ స్పీడ్‌తో పనిచేసే ఈ ఇంటర్నెట్‌తో.. కేవలం రెప్పపాటులో నెట్‌ఫ్లిక్స్ లైబ్రరీలో ఉన్న డేటా మొత్తాన్ని డౌన్‌లోడ్ చేసుకోవచ్చని నిరూపించారు. అమెరికాలో ఉన్న సగటు ఇంటర్నెట్ కనెక్షన్ల కంటే ఇది 3.5 మిలియన్ రెట్ల వేగవంతమైనదని అంటున్నారు. ప్రత్యేక ఫైబర్ ఆప్టిక్ కేబుల్ సాయంతో జపాన్ ఈ వేగవంతమైన నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేసింది. ఇందుకోసం పరిశోధకులు ట్రాన్స్‌మీటర్లు, రిసీవర్లు, 19 లూపింగ్ సర్క్యూట్లను వినియోగించారు. ఈ లూపింగ్ సర్క్యూట్ ఒక్కోటి 86.1 కిలోమీటర్ల పొడవు ఉంది. ఈ లూప్స్ నుంచి సిగ్నళ్లు వెళ్లి డేటాను అందిస్తాయి. .

సంపాదకీయం

# మానవ వనరుల వినియోగంలో వైఫల్యం!

జనాభా పెరుగుదల అన్నది అభివృద్ధికి సూచిక కానేకాదు. జనాభా వల్ల వనరులు తగ్గుతాయి. ఆర్థిక భారం పడుతుంది. భారత్ లాంటి ప్రజాస్వామ్య దేశంలో జనాభా వల్ల ఖజానాపై అత్యధిక భారం పడుతుంది. ఎందుకంటే వీరందరికి పెన్షన్లు ఇవ్వాలి. కిలోరూపాయి బియ్యం పథకం అమలు చేయాలి. ఇంట్లో ఎందరు ఉంటే అంతమందికి బియ్యం ఇవ్వాలి. ఎందరుంటే అంతమందికి పెన్షన్లు ఇవ్వాలి. వీరుమాత్రం దర్జాగా ప్రభుత్వ పథకాలతో కాలక్షేపం చేస్తూ బలాదూర్‌గా తిరుగుతున్నారు. ఇప్పటికే ఏ రంగంలోనయినా కూలీల కొరత తీవ్రంగా ఉంది. జనాభా ఉన్నాకూలీలు దొరకని దేశం ఒక్క భారత్ మాత్రమే అయివుంటుంది. జనాభాను ఉపయోగించి వస్తూత్పత్తి చేసి, ఎగుమతులు చేయడం ద్వారా పటిష్ట ఆర్థిక విధానాలు అమలు చేసే ప్రణాళికలు భారత దేశంలోని ప్రభుత్వాల వద్ద లేవు. చైనాలాంటి దేశాలు అధిక జనాభాను కూడా ఆర్థిక ఉత్పత్తికి కేంద్రాలుగా ఉపయోగించుకుంటున్నాయి. ప్రజలందరికి పని కల్పించి, వారితో వస్తూత్పత్తిని ప్రోత్సహిస్తున్నారు. దాంతో విదేశాలకు ఎగుమతులు పెంచి ఆర్థికంగా బలపడుతున్నారు. కానీ భారత్‌లో అది సాధ్యం కావడం లేదు. ఇప్పటికే వ్యవసాయానికి కూలీలు దొరకడం లేదు. పనులు చేసేందుకు ఎవ్వరూ ముందుకురావడంలేదు. పనిచేయకున్నా పస్తులుండే పరిస్థితులు లేవు. ఎందుకంటే ప్రభుత్వం ఏదోరకంగా ఏదో ఒక పథకంతో ఆదుకుంటోంది. లేదా రాజకీయ పార్టీల జెండాలు మోస్తే వారే మందు, బిర్యానీలు సరఫరా చేస్తుంటారు. ఇలా మానవవనరులను వృధా చేసుకుంటున్న ఏకైక దేశం భారత్ మాత్రమేనని చెప్పడంలో వెనకాడాల్సిన పనిలేదు. దీనికంతటికీ ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలే కారణం. ఉచిత పథకాలతో ప్రజలను సోమరులుగా తయారు చేస్తున్నారు. అందువల్ల వారు పనిచయడానికి ఇష్టపడడం లేదు. ప్రభుత్వ పథకాలు ఏవేవి వస్తున్నాయో లెక్కలు కట్టి మరీ రాబట్టు కుంటున్నారు. దీంతో వారు కాయకష్టం చేయడానికి ఇష్టపడడం లేదు. భారతదేశంలో 140 కోట్ల జనాభా ఉన్నా ప్రతిరంగంలోనూ కార్మికుల కొరత ఉంది. అందరూ వైట్ కాలర్జాబ్‌లే చేయాలనుకుంటున్నారు. స్వయం ఉపాధి రంగాలపై శ్రద్ద చూపడం లేదు. ఆయా రంగాలకు రుణాలు ఇచ్చి ప్రోత్సహించేలా ప్రభుత్వ విధానాలు ఉండడం లేదు. ఉదాహరణకు కోళ్ల పెంపకానికి డిమాండ్ ఉంది. అలాగే పాడిపరిశ్రమకునిత్యం డిమాండ్ ఉంది. గొర్రెలు, చేపల పెంపకానికి కూడా డిమాండం ఉంది. ఈ రంగాల్లో స్వయం సమృద్ధితో ఉపాధి పొందవచ్చు. కానీ యువత అందుకు సిద్దంగా లేదు. ఈ క్రమంలో జనాభా పెరగాలని రష్యా లాంటి దేశాలు ఆరాటపడు తున్నాయి. భారత్ లాంటి దేశాలు వద్దు బాబోయం అంటున్నాయి. కొన్ని దేశాలు ఇప్పటికే అధిక జనాభాతో సతమతమవుతూ..జనాభా నియంత్రణ చర్యలు పాటిస్తున్నాయి. మరికొన్ని దేశాలు జనాభా పెరుగుదలకు ప్రోత్సాహకాలు ఇస్తున్నాయి. గతంలో జనాభా నియంత్రణను కఠినంగా అమలు చేసిన దేశాలు కూడా ఇప్పుడు ఆ నిబంధనను సడలిస్తున్నాయి. భారతదేశంలోని కొన్ని రాష్ట్రాల పరిస్థితులు కూడా ఇలాగే ఉన్నాయి. జనాభా పెరగాలని ఎపి సిఎం చంద్రబాబు లాంటి వారు కోరుకుంటున్నారు. యూపీ, బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రాలు ఇప్పటికీ జనాభా నియంత్రణకు ప్రాధాన్యమిస్తుండగా, దక్షిణాదికి చెందిన ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక, తెలంగాణ వంటి రాష్ట్రాలు జనాభా పెరుగుదలను ప్రోత్సహించే దిశలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో జనాభా అనేది ప్రధాన సమస్య కాదని, ప్రభుత్వాల వద్ద సరైన ప్రణాళికలు లేకపోవడమే అసలు కారణమని తెలుస్తున్నది. జనాభా పెరగాలంటున్న చంద్రబాబు లాంటి వారివద్ద సరైన ప్రణాళికలు లేవు. ఉన్న జనాభాను ఎలా వినియోగిం చుకోవాలో తెలియదు. ఇప్పటికే ఖజానా భారంగా మారినా ఊరూరా పెన్షన్ల పంపిణీని జాతరలా కొనసాగి స్తున్నారు. ఇదంతా

కేవలం రాజకీయ ప్రయోజనాలు ఆశించి చేస్తున్నదే తప్ప మరోటి కాదు. సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకొని, సరైన ప్రణాళికలతో జనాభాను వినియోగించుకుంటే దేశంలో అద్భుత ఫలితాలు సాధించవచ్చు. వస్తూత్పత్తని పెంచవచ్చు. వ్యవసాయక దేశమైన భారత్‌లో తిండిగింజలను పండించవచ్చు. వనరులను ఉపయోగించుకుని వ్యవసాయంలో ఆర్థిక విప్లవం తీసుకుని రావచ్చు. కానీ ఇలా ఆలోచన చేసే నేతలు దేశంలో లేరు. 140 కోట్ల జనాభాతో ప్రపంచంలో భారతదేశం మొదటి స్థానంలో ఉండగా, చైనా రెండో స్థానంలో ఉన్నది. జనాభా పెరుగుదల సమస్యలు దేశాల ఆర్థిక, సామాజిక, పర్యావరణంపై ఆధారపడి ఉంటాయి. సరైన ప్రణాళిక లేనప్పుడు జనాభా పెరుగుదల ఒత్తిడిని సృష్టిస్తుంది. వనరులను దెబ్బతీస్తుంది. పర్యావరణ విధ్వంసానికి కారణం అవుతుంది. అయితే సమర్థవంత మైన విధానాలతో ఈ సవాళ్లను అధిగమించవచ్చు. జనాభాను ఉపయోగించుకోవడం అన్నది నేతల సమర్థతకు పరీక్ష లాంటిది. అధిక జనాభా ఉన్నా కొన్ని దేశాలు సరైన ప్రణాళికలతో అభివృద్ధిపథంలో దూసుకు పోతున్నాయి. అందుకు చైనా మన కళ్లముందు కనిపిస్తున్న ఉదాహరణ. అధిక జనసాంద్రత ఉన్నప్పటికీ సింగపూర్ సమర్థవంతమైన ప్రణాళిక ద్వారా ఆర్థిక, సామాజిక అభివృద్ధిని సాధించింది. ప్రపంచంలో జనసాంద్రత పరంగా సింగపూర్ మూడో స్థానంలో ఉంది. ఈ దేశ వైశాల్యం 719.9 చదరపు కిలోమీటర్లు కాగా, చదరపు కిలోమీటర్‌కు 8,595 మంది నివసిస్తున్నారు. అధిక ఆర్థిక వృద్ధి, అత్యుత్తమ గృహనిర్మాణం, ఆరోగ్య సేవలతో ప్రపంచంలోనే ఈ దేశం అగ్రగామిగా ఉంది. జనసాంద్రత పరంగా చైనా ప్రపంచవ్యాప్తంగా 83వ స్థానంలో ఉంది. 1980 నుంచి 2015 వరకు చైనా వన్ చైల్డ్ పాలసీని అమలు చేసి, దాదాపు 40 కోట్ల జనాభాను నియంత్రించింది. ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చిన ఆ దేశం జనాభా వనరులను సమర్థవంతం గా ఉపయోగించింది. ఫలితంగా చైనా రెండో అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదిగింది. ప్రపంచంలోని ఇతర దేశాలతో పోల్చుకుంటే భారతదేశంలో 35 ఏళ్లలోపు యువ జనాభా 65 శాతం ఉంది. ఈ జనాభాను పనివిధానంలోకి మారిస్తే అద్భుతాలు సాధించవచ్చు. ఇది సరైన ప్రణాళికతో ఆర్థిక వృద్ధికి దోహదపడు తుంది. ఎగుమతి ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా యువ జనాభాను ఉత్పాదక శక్తిగా మార్చవచ్చు. అయితే ఇప్పటి వరకు ఏ రాష్ట్రం లేదా కేంద్రం ఇలాంటి ఆలోచనలు చేయలేదు. ప్రజాస్వామ్యంలో ఓటు ప్రధానం కనుక అటువైపే ప్రణాళికలు ఉంటున్నాయి. ఈ దుస్థితి పోవాలంటే జనాభాను తగ్గించుకోక తప్పదు.

## అహంకారమే పతన హేతువు !

**తిరుమల,జూలై11(జై భీమ్ న్యూస్):**

ప్రతి వ్యక్తీ గొప్పవాడు కావాలని కలలు కంటుంటాడు. కొందరు విశేషంగా ధనం సంపాదించి, తాము గొప్పవారమనే భ్రమతో గర్విస్తారు. మరికొందరు హోదా లభించగానే అధికార దర్పం, అహంకారం ప్రదర్శిస్తారు. ఇది సహజం. కానీ, అందరికన్నా గొప్పవాడు కావాలని కొందరు ఆరాటపడతారు. అలా కావటానికి చేతనైన అన్ని రకాల విధానాలూ అనుసరిస్తారు. అడ్డదారులు తొక్కుతారు. అవినీతికి సిద్ధపడతారు. అనాయాసంగా, నిస్సంకో చంగా అబద్దాలు ఆడతారు. ఇది కూడా ఆధిక్యతాభావం వల్లనే! కొందరు తమకంటే అందరూ తక్కువ స్థాయిలోనే ఉండాలని కోరుకుంటారు. తమకన్నా ఎవరు మించిపోతున్నా భరించలేరు. అసూయతో కుమిలిపోతారు. వారిమీద కక్షగా ఉంటారు. అవకాశం లభిస్తే, ఏదో విధంగా, తమకన్నా అధికులకు అపకారం చేస్తారు. వారికి కష్టనష్టాలు కలిగినప్పుడు, లోలోపల సంతోషపడుతూ, పైకి కపట సానుభూతి ప్రకటిస్తారు. దుర్యోధనుడికి సుయోధనుడు అనే మరొక పేరు ఉంది. నిజానికి అతడు అసూయాధనుడు. పాండవుల ఔన్నత్యాన్ని, ఆధిక్యతను సహించలేక పోతుండేవాడు. బాల్యం నుంచే పాండవుల పట్ల అసూయ, ద్వేషం కలిగి ఉండేవాడు. అసూయ అగ్ని వంటిది. ద్వేషమూ అంతే. ఏ కర్ర నిప్పు ఆ కర్రనే కాల్చినట్టు, ఎవరు అసూయాపరులో, వారినే అసూయాద్వేషాలు దహిస్తాయి. ఇది నిత్య సత్యం.

# యూనివర్సిటీల్లో పెత్తనానికి కేంద్రం యత్నం

**రోహిత వేములను అడ్డుకున్న వారికి అందలం**
**బెదరింపులకు పాల్పడ్డ రామచంద్రరావుకు బిజెపి పదవి**
**దళితులు, ఆదివాసీలను అణగదొక్కేవారికి పదవులు**
**ఢిల్లీలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క**

**న్యూఢిల్లీ,జూలై11(జై భీమ్ న్యూస్):**

హెచ్‌సీయూ పీహెచ్‌డీ స్కాలర్ రోహిత్ వేముల ఆత్మహత్యకు కారణమైన రామచందర్ రావును తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా ఎలా నియమిస్తారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రశ్నించారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావుపై డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. శు క్రవారం నాడు దిల్లీలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన హక్కులను భాజపా ప్రభుత్వం హరిస్తోందన్నారు. ఆయనకు ఆ పదవి ఇవ్వడంపై బీజేపీ అధిష్టానం పునరాలోచన చేయాలన్నారు. రోహిత్ వేముల మరణానికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోకుండా పదవులు ఇస్తున్న బీజేపీ.. దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రోహిత్ వేముల ఆత్మహత్య ఘటనపై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ జరుపుతోందన్నారు. త్వరలోనే తెలంగాణలో రోహిత్ వేముల చట్టాన్ని తీసుకువస్తామని.. న్యాయశాఖ దీనిపై పనిచేస్తోందని చెప్పారు. రోహిత్ ఆత్మహత్యకు కారణమైన బండారు దత్తాత్రేయకు గవర్నర్ పదవి, ఏబీవీపీ నాయకుడు సుశీల్ కుమార్‌కు ఢిల్లీ యూనివర్శిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్, రామచందర్ రావుకు తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి ఇచ్చారన్నారు. 2016లో యూనివర్శిటీ- యాజమాన్యం రోహిత్ వేములపై చర్యలు తీసుకునేలా యూనివర్శిటీ- వద్ద రామచందర్‌రావు ఆందోళన చేశారని గుర్తుచేశారు. ప్రస్తుతం దళితులు భయపడేలా బీజేపీ వ్యవహరిస్తోందని మండిపడ్డారు. దళితులు, ఆదివాసీలకు దేశంలో గౌరవం లేకుండా బీజేపీ ప్రవర్తిస్తోందని విమర్శించారు. దేశంలో దళితులు, ఆదివాసీలకు వ్యతిరేకంగా వ్యవహరించే వారికి బీజేపీ పదవులు ఇస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ వ్యవహరిస్తున్న తీరు ఆందోళనకరమన్నారు ఉపముఖ్యమంత్రి. రాజ్యాంగానికి వ్యతిరేకంగా బీజేపీ వ్యవహరిస్తోందని ఫైర్ అయ్యారు. దేశంలో వందల ఏళ్లుగా వెనుకబడిన వర్గాలు అణచివేతకు గురవుతున్నాయని తెలిపారు. దేశంలో ఉన్న ప్రతీ పౌరుడి హక్కులను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని డిప్యూటీ- సీఎం స్పష్టం చేశారు. అలాగే రోహిత్ వేముల చనిపోతే కనీసం ఆ కుటు-ంబాన్ని కేసీఆర్ పరామర్శించలేదని వ్యాఖ్యలు చేశారు. ఏ రోజు కూడా యూనివర్శిటీల సంక్షేమాన్ని పట్టించుకోలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తోందని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శించారు. యూనివర్సిటీలపై పెత్తనాన్ని సహించబోమని స్పష్టం చేశారు. ఏబీవీపీ, ఏఎస్‌ఏ మధ్య ఘర్షణ జరిగినప్పుడు భాజపా నేత రామచందర్‌రావు హెచ్‌సీయూకి వెళ్లి అధికారులపై ఒత్తిడి తెచ్చారు. రోహిత్ వేములతో పాటు మరో నలుగురు విద్యార్థులను యూనివర్సిటీ- నుంచి సస్పెండ్ చేయడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో అతను ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పట్లో ఈఘటన దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. దళిత, ఆదివాసీలను భాజపా చిన్నచూపు చూస్తోంది. కేంద్ర ప్రభుత్వం చర్యలను మేధావులు వ్యతిరేకించాలని భట్టి విక్రమార్క అన్నారు. 2017లో హైదరాబాద్ యూనివర్సిటీలో జరిగిన రోహిత్ వేముల ఆత్మహత్య దేశాన్ని కుదిపేసిందని గుర్తు చేస్తూ.. ఆ ఘటన వెనుక ఉన్న అసలు బాధ్యులను దేశ ప్రజలముందు నిలబడే చర్యనే అతి పెద్ద ప్రశ్నగా ఆయన అభివర్ణించారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. 2017 లో రోహిత్ వేముల ఆత్మహత్య దేశాన్ని షేక్ చేసింది. సూసైడ్ లేఖలో రోహిత్ వేముల రాసిన అంశాలను పరిశీలిస్తే, ఎన్నో విషయాలు తెలుస్తాయి. ఆత్మగౌరవం కోసం చేస్తున్న పోరాటాలను అడ్డుకున్న ఏబీవీపీ సుశీల్ కుమార్కు డిల్లీ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టు ఇచ్చారు. ఇది దేశంలో జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలు గమనించాలని భట్టి ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేషన్ విద్యార్థులపై రామచందర్ రావు ఒత్తిడి తెచ్చారని.. వీసీపై ఒత్తిడి తెచ్చిన వ్యక్తిని బీజేపీ ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించడమంటే, దళితులను ఇబ్బంది పెట్టిన వారికి బహుమతి ఇచ్చినట్లే అని వ్యాఖ్యానించారు. అలాగే రోహిత్ వేముల కేసు పునర్విచారణకు కోర్టును ఆశ్రయించామని, త్వరలోనే తెలంగాణలో 'రోహిత్ వేముల చట్టం' తీసుకురావాలని సంకల్పించినట్లు- అయన వ్యాఖ్యానించారు.

## హెసిఎ అవకతవకలపై లోతైన విచారణ

**నిందితుల కస్టడీకి సిఐడి పిటిషన్**

**హైదరాబాద్,జూలై11(జై భీమ్ న్యూస్):**

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ)లో చోటుచేసుకున్న ఆర్థిక అవకతవకలపై సీబీఐ దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది. ఈ కేసులో ఇప్పటికే అరెస్ట్ అయిన ఐదుగురు నిందితులు 14 రోజుల రిమాండ్‌లో ఉన్నారు. ఈ నేపథ్యంలో నిందితులను మరింతగా విచారించాల్సిన అవసరం ఉందంటూ, తెలంగాణ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ (సీఐడీ)మల్కాజ్‌గిరి కోర్టులో కస్టడీ పిటిషన్‌ను దాఖలు చేసింది. సీఐడీ తమ పిటిషన్‌లో నిందితులను 10 రోజుల పాటు తమ కస్టడీకి అప్పగించాలని కోరింది. ఈ కస్టడీ పిటిషన్‌పై నేడు మల్కాజ్‌గిరి కోర్టు విచారణ జరిపనుంది. విచారణ అనంతరం కోర్టు తుది తీర్పు వెల్లడించనుంది. హెచ్‌సీఏ వ్యవహారాలపై విచారణ చేస్తున్న సీఐడీ, అసోసియేషన్ పేరుతో భారీగా అక్రమాలు చోటు-చేసుకున్నట్టు- గుర్తించింది. హెచ్‌సీఏకి వచ్చిన నిధుల దుర్వినియోగం, క్లబ్బులకు జరిగిన నిధుల కేటాయింపు, ఖర్చుల తీరును తేల్చే క్రమంలో అనేక అనుమానాస్పద అంశాలు వెలుగులోకి వచ్చాయి. ప్రధానంగా హెచ్‌సీఏ మాజీ అధ్యక్షుడు జగన్మోహన్ రావు ఈ అవకతవకలకు కీలక సూత్రధారిగా వ్యవహరించినట్టు- అధికారులు భావిస్తున్నారు. బీసీసీఐ, ఐపీఎల్ ఫ్రాంచైజీల నుంచి గత రెండు సంవత్సరాలలో హెచ్‌సీఏకి దాదాపు రూ. 300 కోట్లు- వచ్చినట్టు సమాచారం. ఈ మొత్తంలో ఎన్నికలు, క్లబ్‌లకు నిధుల మంజూరు, ప్రాజెక్టుల కేటాయింపులపై అనేక ప్రశ్నలు నిలుస్తున్నాయి. ఈ అంశాలపై స్పష్టత కోసం సీఐడీ నిందితులను కస్టడీలోకి తీసుకుని విచారించాలని కోరుతోంది. ఈ కేసు నేపథ్యంలో హెచ్‌సీఏలో ఉన్న లోపాలను సమూలంగా పరిష్కరిం చాలని, ఆటతో నడిచే వ్యవస్థలు పారదర్శకంగా ఉండాలని క్రికెట్ అభిమానులు ఆశిస్తున్నారు. ఇదిలా ఉంటే.. ఐ ఈఆలో అవకతవకలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి దిగింది. ఐఈఆ కేసు వివరాలు ఇవ్వాలని సీఐడీకి ఈడీ లేఖ రాసింది. రిమాండ్ రిపోర్టులు, వాంగ్మూలాలు ఇవ్వాలని లేఖలో సీఐడీని ఈడీ కోరింది. సీఐడీ నుంచి వివరాలు రాగానే కేసు ఈడీ నమోదు చేయనుంది.

## కల్తీకల్లు బాధితుల్లో కిడ్నీ పేషెంట్లు

**కిడ్నీలు పనిచేయని వారు 9మంది**
**హెల్త్ బులిటెన్ విడుదల చేసిన నిమ్స్**

**హైదరాబాద్,జూలై11(జై భీమ్ న్యూస్):**

కల్తీకల్లు కారణంగా చికిత్స పొందుతున్న బాధితుల హెల్త్ బులిటెన్‌ను నిమ్స్ వైద్యులు విడుదల చేశారు. చికిత్స పొందుతున్న వారిలో కిడ్నీ బాధితులు సంఖ్య పెరుగుతోందని.. కిడ్నీ పనిచేయని వారి సంఖ్య 9 మందికి చేరిందని తెలిపారు. మరో ఇద్దరు బాధితులకు కూడా డయాలసిస్ చేయాల్సి పరిస్థితి ఉన్నట్లు- వెల్లడించారు. చికిత్స పొందుతున్న వారిలో 11 మంది ఆరోగ్యంగా నిలకడగా ఉన్నట్లు- వైద్యులు వెల్లడించారు. ఇంకో 12 మందిని అబ్జర్వేషన్లో ఉంచి చికిత్స అందిస్తున్నామని బులిటెన్లో పేర్కొన్నారు. కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనలో బాధితుల సంఖ్య 44కి చేరింది. ఈ ఘటనలో ఇప్పటివరకు నలుగురు ప్రాణాలు కోల్పోయినట్లు- తెలంగాణ వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ని(గురువారం) తెలిపారు. ప్రస్తుతం నిమ్స్‌లో 31 మంది, గాంధీ ఆస్పత్రిలో ఆరుగురు చికిత్స పొందుతున్నట్లు వెల్లడించారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో మరో ఏడుగురికి చికిత్స అందిస్తున్నట్లు- చెప్పారు. మంగళవారం కూకట్‌పల్లి పరిధిలోని పలు కల్లు కాంపౌండ్‌లలో కల్తీకల్లు తాగి పలువురు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే.

# రష్యా నుంచి చమురు దిగుమతులు

**ఓ రకంగా ప్రపంచ ఆర్థికానికి మేలు జరిగింది**
**కేంద్ర పెట్రోలియ శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పురి**

**న్యూఢిల్లీ,జూలై11(జై భీమ్ న్యూస్) :**

రష్యా నుంచి చమురు కొనడం ద్వారా భారత్ ప్రపంచానికి మేలు చేసిందని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పురి తెలిపారు. ఓరకంగా భారత్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మేలు చేసిందని అన్నారు. లేదంటే అంతర్జాతీయ మార్కెట్లో ధరలు ఆకాశన్నంటేవని తెలిపారు. ఉక్రెయిన్‌పై యుద్ధం సాగిస్తున్న రష్యాపై పశ్చిమ దేశాలు ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ మాస్కో నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడంపై అప్పట్లో అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. దీనిపై భారత్ ఎప్పటికప్పుడు స్పష్టతనిస్తూనే ఉంది. తాజాగా కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పురి దీనిపై మరోసారి స్పందించారు. రష్యా చమురును ఎన్నడూ ఆంక్షల పరిధిలోకి తీసుకురాలేదు. కేవలం దాని ధరపై మాత్రమే పరిమితి విధించారు. ప్రపంచ చమురు సరఫరా గొలుసు ఎలా ఉంటుందన్న వాస్తవం చాలామందికి తెలుసు. రష్యా నుంచి డిస్కౌంట్లో వచ్చిన చమురును భారత్ కొనుగోలు చేయడం వల్ల ప్రపంచ మార్కెట్లకు మేలే జరిగింది. లేదంటే చమురు ధరల మోత మోగేదని పురి అన్నారు. సాధారణంగా రష్యా రోజుకు 9 మిలియన్ బ్యారెళ్ల చమురును ఉత్పత్తి చేస్తోంది. ప్రపంచంలోని అతిపెద్ద ముడిచమురు ఉత్పత్తిదారుల్లో మాస్కో ఒకటి. ఇక, ప్రపంచవ్యాప్తంగా రోజుకు 97 మిలియన్ బ్యారెళ్ల చమురు సరఫరా అవుతోంది. ఆంక్షల కారణంగా ఇందులో 9 మిలియన్ బ్యారెళ్ల సరఫరా ఒక్కసారిగా ఆగిపోతే.. ప్రపంచ వినియోగంలో 10శాతం తగ్గించు కోవాల్సి వస్తుంది. అది అసాధ్యం. అప్పుడు సరఫరా తగ్గడంతో బ్యారెల్ చమురు ధర 120-130 డాలర్లకు పెరిగేదని కేంద్రమంత్రి వివరించారు. ఎనర్జీ మార్కెట్‌ను అర్థం చేసుకోలేనివారే ఇలాంటి అంశాలపై మాట్లాడతారని ఆయన దుయ్యబట్టారు.

# బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ ప్రకటన

**రైల్‌రోకో వాయిదా వేస్తున్నట్లు కవిత వెల్లడి**

**హైదరాబాద్,జులై 11(జై భీమ్ న్యూస్):**

బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తీసుకొస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ఈనెల 17న చేపట్టిన రైల్ రోకో కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రకటించారు. ఆర్డినెన్స్ తీసుకునిరావడాన్ని తెలంగాణ బీసీ బిడ్డలు, జాగృతి విజయంగా భావిస్తున్నామని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ప్రజా ఉద్యమాల ద్వారా ఒత్తిడి తేవడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. బీసీ బిల్లును షెడ్యూల్-9లో పెట్టాలి. దీనికోసం బీసీ బిడ్డ, కేంద్రమంత్రి బండి సంజయ్ చొరవ తీసుకోవాలి. ఆర్డినెన్స్ తీసుకొస్తామని చెప్పినందున ఈ వారం రోజులు ప్రభుత్వ కార్యాచరణను గమనిస్తాం. దీనిపై ముందుకెళ్లకపోతే రైల్ రోకో చేపడతాం అని కవిత అన్నారు. అంతకుముందు బంజారాహిల్స్‌లోని తన నివాసం నుంచి జాగృతి శ్రేణులతో ర్యాలీగా లోయర్ ట్యాంక్‌బండ్‌కు వెళ్లారు. అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆమె నివాళుల ర్పించారు. స్థానిక ఎన్నికలకు ముందే 42 శాతం బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తీసుకొస్తామని మంత్రి పొంగులేటి చెప్పారు. ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. ప్రభుత్వ ప్రకటన నేపథ్యంలో ఈనెల 17న చేపట్టిన రైల్ రోకో కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నామని అన్నారు. అయితే మాకు కొన్ని అనుమానాలు కూడా ఉన్నాయి. ఆర్డినెన్స్ ఇచ్చి వెంటనే రిజర్వేషన్లు అమలు చేయగలిగితే అధికారంలోకి వచ్చిన 18 నెలలు ఎందుకు ఆగారని అన్నారు. రాజకీయ లబ్ధి కోసమే అలా చేశారని మేం భావిస్తున్నాం. కాంగ్రెస్ ఇచ్చిన హామీల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే రిజర్వేషన్ల చుట్టూ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల హామీలు అమలు చేయకపోవడంతో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఇబ్బంది పడుతున్నారు. రాజ్యాంగ సవరణ జరిగితే బీసీలకు రాజకీయంగా హక్కులు లభిస్తాయి. విద్య, ఉద్యోగాల గురించి కూడా ప్రభుత్వం చెప్పాలి. కేంద్రంలో అధికారంలో ఉన్నందున భాజపా అనుకుంటే ఒకే ఒక్క నిమిషంలో రాజ్యాంగ సవరణ చేసి ఇవ్వగలదు.. కానీ ఇవ్వడం లేదు. దోషమంతా కాంగ్రెస్‌పై నెట్టి తప్పించుకోవాలని చూస్తున్నారేమోనని, అయితే దీనిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# మానసిక సమస్యలపై అవగాహన కార్యక్రమం

**సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రహసిత్**





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ధర్మసాగర్ జిల్లా పరిషత్ హై స్కూల్, గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో డాక్టర్ ప్రహసిత్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు మానసిక సమస్యలు అయినటువంటి జ్ఞాపకశక్తి సమస్యలు, పరీక్షల భయము, ఆత్మహత్య ఆలోచనలు, ఒత్తిడి ఆందోళన, ఒంటరిగా అనిపించడం, అలాగే విద్యార్థులకు లైఫ్ స్కిల్స్, గోల్ సెట్టింగ్, టైం మేనేజ్మెంట్ గురించి వివరించడం జరిగింది. అలాగే మాదకద్రవ్యాలు అయినటువంటి డ్రగ్స్, గంజాయి,కొకైను, పొగాకు సంబంధించిన చుట్ట బీడీ సిగరెటు ఉపయోగించడం వలన కలిగే నష్టాల గురించి వివరించడం జరిగింది. విద్యార్థులు ఎవరైనా ఎలాంటి మానసిక సమస్యలు, చెడు వ్యసనాలకు బానిసలైన, వాడి నుండి విముక్తి పొందడానికి టేలిమానస్ 14416 కి కాల్ చేసి మీ యొక్క సమస్యలను పరిష్కరించుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ జీవితంలో మంచి స్థాయికి రావాలని ఆలోచన ఉంటే ఇలాంటి చెడు వ్యసనాలు, మారకద్రవ్యాలకు దూరంగా ఉండాలని అలాగే విద్యార్థులు ఎలాంటి ఒత్తిడిలకు గురికాకుండా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో హై స్కూల్ ఇన్చార్జి రమా మేడం, కళాశాల లెక్చరర్స్, సోషల్ వర్కర్ నరేష్ ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు శాగంటి శ్రీనివాస్ కు ఐజేయూ నాయకుల పరామర్శ



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

సీనియర్ జర్నలిస్టు, ప్రజాపక్షం కేయూ క్యాంపస్ రిపోర్టర్ డాక్టర్ శాగంటి శ్రీనివాస్ ను పలువురు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నాయకులు శుక్రవారం పరామర్శించారు. ఇటీవల శాగంటి శ్రీనివాస్ కు హైదరాబాద్ లోని సన్ షైన్ హాస్పిటల్ లో అనారోగ్యం కారణంగా సర్జరీ జరిగింది. చికిత్స అనంతరం ప్రస్తుతం హనుమకొండలోని అడ్వకేట్స్ కాలనీలోని నివాసంలో ఆయన విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నాయకులు ఆయనను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా యూనియన్ తరుపున అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. శ్రీనివాస్ ను పరామర్శించిన వారిలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకనాల సంతోష్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, నాయకులు సంపతి ప్రభాకర్, ఎండి ఉస్మాన్ పాషా తదితరులు ఉన్నారు.

# ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ జాతీయ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

**జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం తరపున వివిధ రంగాలలో విశేష ప్రతిభ కనబరచిన బాల బాలికలకు ప్రతి ఏటా ప్రధానం చేస్తున్న ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ జాతీయ అవార్డులకు ఔత్సాహిక బాల బాలికల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2025-26 సంవత్సరానికి గాను అందించనున్న రాష్ట్రీయ బాల పురస్కార్ జాతీయ అవార్డులకు దరఖాస్తులను ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చని, 18 ఏళ్లలోపు బాల బాలికలు ఆవిష్కరణ మరియు సృజనాత్మకత, సామాజిక సేవ, పర్యావరణం పరిరక్షణ, క్రీడలు, కళలు, సంస్కృతి, సైన్స్ మరియు టెక్నాలజీ, ఇతర రంగాల్లో ప్రతిభ కనబరచిన బాలల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, అర్హులైన వారు తమ దరఖాస్తులను జూలై 30,లోపు ఆన్ లైన్లో http://awards.gov.in వెబ్ సైట్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆన్లైన్‌లో దరఖాస్తు చేసిన వివరాల హార్డ్ కాపీలను జిల్లా కలెక్టర్ కార్యాయలయం (సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సముదాయం ( జి1, జి2)లో సంప్రదించాలని జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి పేర్కొన్నారు.

# అర్హులైన దంపతులకు తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులపై అవగాహన కలిగించాలి





**డాక్టర్ ఏ.అప్పయ్య జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఈరోజు ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి హనుమకొండ సమావేశ మందిరంలో డాక్టర్ మంజుల ప్రోగ్రాం అధికారి మాతా శిశు సంక్షేమం అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి డాక్టర్ ఏ అప్పయ్య మరియు సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డి ఎం అండ్ హెచ్ఓ డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ ప్రపంచ జనాభా 820 కోట్లు ఉండగా అందులో 146 కోట్ల జనాభాతో మన భారతదేశం ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉందని, ఈ సంవత్సరం థీమ్ ప్రణాళిక బద్ధమైన మాతృత్వం కోసం గర్భధారణల మధ్య ఆరోగ్యకరమైన సమయం అంతరం, నినాదం శారీరకంగా మానసికంగా సిద్ధంగా ఉన్నప్పుడే తల్లి కావడానికి సరైన సమయంలకు అనుగుణంగా వైద్య ఆరోగ్య సిబ్బంది ఇతర ప్రభుత్వ విభాగాల వారితో సమన్వయంతో పని చేస్తూ బాల్య వివాహాల నియంత్రణ, శారీరకంగా మరియు మానసికంగా సంసిద్ధంగా ఉన్నప్పుడే గర్భధారణ గురించి ఆలోచించడం, కొత్తగా పెళ్లయిన దంపతులకు అలాగే మొదటి సంతానం కలిగి ఉన్న దంపతులకు కాన్పుల మధ్య 2-3 సంవత్సరముల వ్యవధి గురించి అందుకోసం అందుబాటులో ఉన్న వివిధ పద్ధతులను అవగాహన కలిగించాలని అనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ అప్పయ్య సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో సగటు సంతానోత్పత్తి రేటు కూడా 1.6కు చేరుకున్నామని, చాలామంది దంపతులు ఒక్కరు లేదా ఇద్దరు పిల్లలకు పరిమితం అవుతున్నారని వారికి పూర్తి ఆరోగ్య రక్షణ కల్పించాల్సిన బాధ్యత మనందరికీ ఉందన్నారు. ప్రసూతి ఆస్పత్రి సూపర్ ఇంటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులలో యుక్త వయసులో పిల్లల నుండి వివాహితులకు గర్భిణీ స్త్రీలకు, అన్ని రకములైన కౌన్సిలింగ్, పరీక్షలు, ప్రసవం, ప్రసవానంతర సేవలు, తాత్కాలిక, శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతులు అందుబాటులో ఉన్నాయని వీటిని ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ప్రసవం అయిన తరువాత ఆసుపత్రిలో ఉన్నప్పుడే పిపి ఐయూసీడీని కాన్పుల మధ్య వ్యవధి కొరకు అమర్చే వీలు ఉందన్నారు. అనంతరం కాన్పుల మధ్య ఎవరి కోసం అంతర ఇంజక్షన్లు వాడుతున్న జి శైలజని సన్మానించి వెయ్యి రూపాయల నగదు ప్రోత్సాహం అందించడం జరిగింది. కుటుంబ నియంత్రణలో విశిష్టమైన సేవలందించిన, అలాగే కోతకుట్టులేని ఆపరేషన్లు నిర్వహిస్తున్న డాక్టర్ ఎండి యాకుబ్ పాషా గారిని, టి విమల నర్సింగ్ ఆఫీసర్,హెల్త్ సూపర్వైజర్ కుమారస్వామి, ఏఎన్ఎం రజిత, టి రమ ఆశ కార్యకర్తలను ఘనంగా సత్కరించి మెమొంటో, సర్టిఫికెట్లను ప్రధానం చేయడం జరిగింది. అంతకుముందు ప్రభుత్వ ఆసుపత్రి నుండి పట్టణ కుటుంబ సంక్షేమ కేంద్రం, పోచమ్మ కుంట పెద్దమ్మ గడ్డ పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది సెంట్ ఆన్స్ నర్సింగ్ విద్యార్థులతో నిర్వహించిన జనాభా ర్యాలీని డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య గారు జెండా ఊపి ప్రారంభించారు. ప్రధాన రోడ్డుపై మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిఎంహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి,అడిషనల్ డిఎంహెచ్వో డాక్టర్ టి మదన్మోహన్రావు, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ విజయకుమార్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ మహేందర్, జిల్లా టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ హిమబిందు , మాతా శిశు సంక్షేమం ప్రోగ్రాం అధికారి డాక్టర్ మంజుల ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఇక్తెదర్ అహ్మద్, వైద్యాధికారి డాక్టర్ గీత జిల్లా మాస్ మీడియా అధికారి వి అశోక్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేషన్ అధికారులు శ్రీ చంద్రశేఖర్, ఎస్ శ్రీనివాస్, కమ్యూనిటీ హెల్త్ అధికారులు నెహ్రూ చంద్ మాధవరెడ్డి హెచ్ఈఓ రాజేశ్వర్ రెడ్డి , ఖాదర్ అబ్బాస్, పబ్లిక్ హెల్త్ నర్సింగ్ అధికారులు రామేశ్వరి ,లీలా, సురేఖ, హెల్త్ సూపర్వైజర్లు బజిలీస్ అమ్మ రమేష్, విప్లవ్ కుమార్, రాజేష్, కమ్యూనిటీ ఆర్గనైజర్లు సరిత కిరణ్మయి, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశలు, సెయింట్ ఆన్స్ నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# తాట తీస్తానన్న పవన్ ఎక్కడ

**కాకినాడ ఘటనపై వైకాపా నేత కళ్యాణి**

**అమరావతి,జులై 11(జై భీమ్ న్యూస్):**

మహిళల మీద చెయ్యి వేస్తే తాట తీస్తా అన్న డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఎక్కడ ఉన్నారని వైసీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కళ్యాణి విమర్శలు చేశారు. 50 మంది మహిళను నెల రోజుల నుంచి వేధిస్తే.. పవన్ కళ్యాణ్ గారు ఏం చర్యలు తీసుకున్నారు అని ప్రశ్నించారు. టీడీపీ నేతల మద్దతుతో మహిళలు, చిన్నారులపై హత్యలు, హత్యాచారాలు జరుగుతున్నాయని మండిపడ్డారు. హోం మంత్రి వంగలపూడి అనిత నివాసానికి కూత వేటు- దూరంలో డ్రగ్స్ దొరకడం దారుణ ఘటన అని వరుదు కళ్యాణి పేర్కొన్నారు. కాకినాడ జీజీహెచ్ రంగరాయ మెడికల్ కాలేజీలో చోటు చేసుకున్న ఘటనపై ఆమె ధ్వజమెత్తారు. కాకినాడ జీజీహెచ్‌లో కీచక పర్వం జరిగింది. ల్యాబ్ అసిస్టెంట్ చేతిలో నెల రోజులకు పైగా వేదింపులకు గురయ్యారు. నేను చెప్పినట్లు- చేయకపోతే ఫెయిల్ చేస్తానని ల్యాబ్ అసిస్టెంట్ బెదిరించాడు. మహిళల మీద చెయ్యి వేస్తే తాట తీస్తా అన్న పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఎక్క?. 50 మంది మహిళలను నెల రోజుల నుంచి వేధిస్తే.. ఏమి చర్యలు తీసుకున్నారు. టీ-డీపీ నేతల మద్దతుతో మహిళలు, చిన్నారులపై హత్యలు, హత్యాచారాలు జరుగుతున్నాయి. ఈ దుర్మార్గాలు హోమ్ మంత్రి అనిత కంటికి కనిపించవా?. పోలీస్ వ్యవస్థను కక్షయ సాధింపు చర్యలకు ప్రభుత్వం వాడుతుంది. రాష్ట్రంలో గంజాయి డ్రగ్స్ విచ్చలవిడిగా పెరిగిపోయింది. హోం మంత్రి నివాసానికి కూత వేటు- దూరంలో డ్రగ్స్ దొరికాయి' అని వరుదు కళ్యాణి మండిపడ్డారు.

# యానాంలో చిక్కి పులస

**వేజీ 15వేలు పలికిన ధర**

**కాకినాడ,జులై11(జై భీమ్ న్యూస్):**

పుస్తెలు అమ్మైనా సరే.. పులస తినాలి' అనే నానుడి గోదావరి జిల్లాలో బాగా విపిస్తుంటు-ంది. 'పులస' చేప దొరకడం చాలా అరుదు కాబట్టే.. జీవితంలో ఒక్కసారైనా పులసను తినాలని భావిస్తుంటారు. నదీ ప్రవాహానికి అతి వేగంగా ఎదురీదడం ఈ చేప ప్రత్యేకత. అంతేకాదు ఈ చేప ఎంతో రుచికరంగా కూడా ఉంటుంది. అందుకే వేలంలో ఎంత ధర పెట్టడానికైనా జనాలు వెనుకాడరు. ఇప్పటికే ఎన్నో పులస చేపలు రికార్డు ధరలో అమ్ముడుపోయాయి. గోదావరి నదికి వరదలు వచ్చే సమయంలో పులస చేపల సీజన్ ఆరంభం అవుతుంది. ఈ ఏడాది కూడా గోదావరికి వరద నీటి తాకిడి పెరిగింది. దాంతో పులస చేపల సీజన్ మొదలైంది. ఎర్ర నీరు ఉధృతంగా రావడంతో పులసలు ఎదురీదుతూ వస్తున్నాయి. ఇప్పటికే గోదావరి తీరానికి సమీపంలో ఉండే యానాం ప్రాంతంలో తొలి పులస చేప చిక్కింది. మూడు రోజుల క్రితం యానాం ఫిష్ మార్కెట్‌లో పులస రూ.4000 ధర పలికింది. శుక్రవారం మరో పులస చేప మత్స్యకారులకు దొరికింది. పులస ప్రియులు వేలంలో పోటీ- పడ్డారు. దాంతో కేజీ ధర రూ.15000 పలికింది. యానాంలో పులసల సందడి మొదలవడంతో మత్స్యకారుల పంట పండుతోంది.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిపై అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి**





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ఆత్మకూర్ మండల పరిధిలోని ఎంపీడీవో కార్యాలయం నందు మండల పరిధిలోని గ్రామాలలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులపై సంబంధిత శాఖల అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అంతకుముందు ఎంపీడీవో కార్యాలయ ఆవరణ నందు వన మహోత్సవంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఏ గ్రామంలోనైతే ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేస్తే ఆ గ్రామాలకు అదనంగా ఇండ్లను మంజూరు చేస్తానని అన్నారు. అధికారులకు పలు సూచనలు చేశారు.అలాగే నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. ఎంత తొందరగా పూర్తి చేసుకుంటే ప్రతి సోమవారం మీ ఖాతాలో ఇందిరమ్మ ఇండ్ల డబ్బులు జమ చేస్తుందన్నారు. ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత లేకుండా చూడాలని,ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి పేదవారికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను దశలవారీగా మంజూరు చేస్తామని అన్నారు.

# జనాభా నియంత్రణ అదుపులో ఉండాలి





**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా వరంగల్ కలెక్టరేట్ మీటింగ్ హాల్లో కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ వరంగల్ అధ్యక్షతన ప్రపంచ జనాభా దినోత్సవం జరుపుకోవడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి మాట్లాడుతూ జనాభా నియంత్రణ అదుపులో ఉండాలి లేకుంటే భావితరాలకు మౌలిక వసతులు ఆరోగ్య రంగంపై ఒత్తిడి, విద్యా వనరులపై ప్రభావము, ఉద్యోగ అవకాశాల కొరత, లింగ అసమానతలు, సామాజిక వ్యత్యాసాలు వస్తాయని, వనరులు సరిపోక సమస్యలు ఉద్భవిస్తాయని తెలిపారు. జనాభాను నియంత్రణలో ఉంచడానికి బాలికల విద్యను ప్రోత్సహించాలి, బాల్య వివాహాలను నిర్మూలించాలి ,గర్భ నిరోధక పద్ధతులపై అవగాహన కల్పించాలి, ఆర్థిక స్వావలంబనను ప్రోత్సహించాలి, సామాజిక అభిప్రాయాలను మార్చడానికి ప్రచారం చేయాలి అన్నారు. వైద్య ఆరోగ్య శాఖతోపాటు వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజలలో జనాభా పెరుగుదల వలన వచ్చు సమస్యల పైన అవగాహన కల్పించాలన్నారు. జనాభా నియంత్రణలో కృషిచేసిన వైద్య ఆరోగ్య శాఖలోని సిబ్బందిని సన్మానించడం, కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించిన దంపతులకు వెయ్యి రూపాయల బహుమతిని అందజేశారు. జనాభా పెరుగుదలను అరికట్టడానికి వివరించే కరపత్రమును ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముందుగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ప్రపంచ జనాభా దినోత్సవం ఈ సంవత్సరం థీమ్ శరీరము, మనసు సిద్ధంగా ఉన్నప్పుడే తల్లి కావడానికి సరి అయిన సమయం పురస్కరించుకొని ఎంజీఎం వరంగల్ నర్సింగ్ స్కూల్ వద్ద నుండి ఎంజీఎం సర్కిల్ వరకు నర్సింగ్ విద్యార్థులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ద్వారా ర్యాలీ నిర్వహించినారు. డాక్టర్ బి సాంబశివరావు వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ ప్రపంచ జనాభా దినోత్సవం జరుపు కోవడం 1989 జులై 11న మొదలైనదని తెలిపారు. ప్రపంచంలో ఇండియాలోనే జనాభా మొదటి స్థానంలో చేరుకున్నది, దానిని నియంత్రించడానికి వైద్య ఆరోగ్యశాఖ ప్రజలలో తాత్కాలికమైన, శాశ్వతమైన కుటుంబ నియంత్రణ పద్ధతులపై అవగాహన కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్వోవిజయలక్ష్మి, డిప్యూటీ డిఎంహెచ్ఓలు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ కొమురయ్య, ఆర్ఎంఓ డాక్టర్ శశి కుమార్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ అర్చన, డాక్టర్ ఆచార్య, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ మోహన్ సింగ్, వైద్యాధికారులు ఆరోగ్యశాఖ సిబ్బంది, నర్సింగ్ కాలేజ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# యూనివర్సిటీ భూముల జోలికి వస్తే ఖబర్దార్

**యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం కోసం వర్సిటీ భూములను కేటాయించవద్దు**

**అన్యక్రాంతమవుతున్న యూనివర్సిటీ భూములను కాపాడి చుట్టూ ప్రహరీ నిర్మించాలి**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ యూనివర్సిటీకీ చెందిన భూములను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం కొరకు కేటాయిస్తూ కాకతీయ యూనివర్సిటీ పాలకమండలి తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ శుక్రవారం వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో యూనివర్సిటీ అతిథి గృహంలో వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ పత్రికా సమావేశాన్ని ఉద్దేశిస్తూ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం నాగార్జున, డిఎస్ఏ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి మర్రి మహేష్, స్వేరో జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయి కుమార్, బిఎస్ఎఫ్ యూనివర్సిటీ అధ్యక్షులు కమ్మర్ పల్లి శివ, ధర్మ స్టూడెంట్స్ యూనియన్ యూనివర్సిటీ కన్వీనర్ ధర్మలు మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘాలుగా మేము ఇంటిగ్రేటెడ్ స్కూల్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి ప్రభుత్వం కేటాయించడం హర్షించదగ్గ విషయమే కానీ, కాకతీయ యూనివర్సిటీ భూములలో నిర్మించడాన్ని వ్యతిరేకిస్తున్నామే తప్ప ఇందులో ఎలాంటి రాజకీయాలకు జోక్యం లేదని వారు తెలిపారు. కొంతమంది విద్యార్థి సంఘ నాయకులు పాలకపక్షానికి కొమ్ముకస్తూ నిజాయితీగా యూనివర్సిటీ భవిష్యత్తు కోసం, యూనివర్సిటీ భూములను కాపాడాలని మేము చేస్తున్న పోరాటాన్ని నీరుగర్చడానికే కుట్రచేస్తున్నారన్నారు. యూనివర్సిటీ విద్యార్థి సంఘాల పేరు చెప్పుకునే విద్యార్థి సంఘ నాయకులు యూనివర్సిటీ భూములపై విద్యార్థుల సమక్షంలో బహిరంగ చర్చకు సిద్ధమాని సవాల్ విసురుతున్నామన్నారు. యూనివర్సిటీ భూములను యూనివర్సిటీ భవిష్యత్తు అవసరాల కోసం కాపాడుకోవాల్సిన విద్యార్థి సంఘ నాయకులు అధికార పార్టీకి కొమ్ము కాస్తూ యూనివర్సిటీ భూములను ఇంటిగ్రేటెడ్ స్కూల్ కి కేటాయించాలనడం సిగ్గుచేటు అని, భవిష్యత్తులో ఇప్పటికే విద్యార్థులకు సరిపడా హాస్టల్స్ లేవు, తదితర విభాగాలకు సరైన భవనాలు లేకుండా ఉన్నాయని, రానున్న రోజుల్లో నూతన కోర్సులు, ఆవిష్కరణల కోసం యూనివర్సిటీ భూములు సరిపోవని ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం పాలకమండలి యూనివర్సిటీ భూములను కేటాయించాలని తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని లేనిపక్షంలో రానున్న రోజులలో సబ్బండ వర్గాలను కలుపుకొని యూనివర్సిటీలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి, డీఎస్ఏ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివలతో పాటు విద్యార్థి సంఘాల నాయకులు శివ, అమర్నాథ్, శేఖర్, రాజు, మురళి, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈరోజు ఓయూకి రానున్న భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ ఉస్మానియా విశ్వవిద్యాలయానికి రానున్నారు. ఈ ఈరోజు శనివారం మధ్యాహ్నం మూడున్నర గంటలకు ఠాగూర్ ఆడిటోరియంలో "భారత రాజ్యాంగ రూపకల్పనలో బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్" అనే అంశంపై విశిష్టోపన్యాసం చేస్తారు. కార్యక్రమానికి భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.ఎస్ నర్సింహ్మా విశిష్ట అతిథిగా హాజరు కానున్నారు. తెలంగా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ గౌరవ అతిథిగా, అడ్వకేట్ జనరల్ ఎ. సుదర్శన్ రెడ్డి ప్రత్యేక అతిథిగా పాల్గొంటారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం స్వాగతోపన్యాసం చేస్తారు. ఓయూలో జరిగే ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం పిలుపునిచ్చారు. అత్యున్నత హోదా కలిగిన అనేక మంది ఈ కార్యక్రమానికి హాజరవుతున్నందున ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. న్యాయమూర్తులు, న్యాయాధికారులు, న్యాయవాదులు, ప్రజా ప్రతినిధులు, ఉన్నతోద్యోగులు, అధ్యాపకులు, విద్యార్థులు, మీడియా ప్రతినిధులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నుంచి సమాచార, పౌరసంబంధాల శాఖ, కేంద్ర ప్రభుత్వం నుంచి దూరదర్శన్ లు ప్రత్యక్ష ప్రసారాన్ని అందిస్తాయని వెల్లడించారు. అన్ని మీడియా సంస్థల నుంచి ఒక్కో ప్రతినిధి పాల్గొనేలా ఏర్పాట్లు చేశామని వివరించారు. పత్రికా, మీడియా ప్రతినిధులు ఓయూ పీఆర్వో కార్యాలయం నుంచి ఎంట్రీ పాస్ లు పొందవచ్చని సూచించారు. లైవ్ ఫీడ్, హై రెజల్యూషన్ ఫొటోలు ఓయూ మీడియా గ్రూప్ లో ఎప్పటికప్పుడు అందజేస్తామని తెలియజేశారు. ఆహ్వానపత్రాలు, ఎంట్రీ పాస్ లు కలిగిన వారు మాత్రమే ఠాగూర్ ఆడిటోరియంకు రావాలని కోరారు. స్థలాభావం వల్ల కేవలం ఆహూతులకు మాత్రమే ప్రవేశం కల్పిస్తున్నట్లు పేర్కొన్న ప్రొఫెసర్ కుమార్... ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



# గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ గౌరవ సభ్యుల కోసం హెల్త్ క్యాంప్ నిర్వహణ

**కేవలం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో సభ్యత్వం కలిగిన గౌరవ సభ్యులకు మాత్రమే..**

**ప్రెస్ క్లబ్ అధ్యక్షకార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య, బొల్ల అమర్, కోశాధికారి కార్యవర్గం, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్.**






**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

గౌరవ సభ్యుల ఆరోగ్య సంరక్షణలో భాగంగా ఈనెల 13 ఆదివారం రోజున ఉదయం 9 గంటలకు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో హెల్త్ క్యాంపు నిర్వహించాలని మా కమిటీ నిర్ణయించింది. అందులో భాగంగా హృద్రోగ, న్యూరో, గ్యాస్ట్రో విభాగంలో సీనియర్ వైద్యులు, సీనియర్ ఫిజీషియన్ లతో ప్రత్యేక క్యాంప్ నిర్వహించాలని అందుకోసం రేపు అనగా (12వ తేదీ శనివారం) ఉదయం 7 గంటలనుండి 9 గంటల వరకు వీబీఆర్ డయాగ్నస్టిక్స్ వారి సహాయంతో ఉచిత రక్త పరీక్షలకు శ్రీకారం చుట్టటం జరిగింది. ఇందుకోసం క్లబ్ ఆవరణలో ప్రత్యేక ఏర్పాట్లు చేయటం జరిగింది. గౌరవ సభ్యులు ఉదయం 7 గంటలకల్లా పడిగడుపున వచ్చి రక్త పరీక్షల కోసం శాంపిల్స్ ఇవ్వగలరని కోరుతున్నాం. ఈ పరీక్షల ఆధారంగా 13 వ తేదీ ఆదివారం హెల్త్ క్యాంపు లో నిపుణులైన వైద్యులు వ్యాధి నిర్ధారణ చేయటం, తగిన వైద్యం అందించడం జరుగుతుంది. 13 వ తేదీ ఆదివారం క్యాంపులో ప్రముఖ కార్డియాలజిస్టులు డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ వివేక్, డాక్టర్ కూరపాటి మధు, డాక్టర్ అనిల్ రెడ్డి, న్యూరో ఫిజీషియన్లు డాక్టర్ వినయ్ కుమార్ గౌడ్, డాక్టర్ శ్రీచరణ్, డాక్టర్ నర్సింగరావు, గ్యాస్ట్రో %ు% ఫిజీషియన్లు డాక్టర్ సుమన్, డాక్టర్ సుమన్, డాక్టర్ వైద్యం గౌతమ్ తదితరులు పాల్గొంటారు. ఆదివారం కార్డియాక్ డాక్టర్లతో పాటు ఈసీజీ మెషిన్లు, టూడీ ఈకో మెషిన్ సైతం క్లబ్లో అందుబాటులో ఉంటుంది. గౌరవ సభ్యులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరుతున్నాం.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై రాష్ట్ర మంత్రిమండలి తీర్మానంపై హర్షం

**బీసీ సంఘాల నాయకులు**



**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర మంత్రిమండలి తీర్మానించడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీసీ సంఘాల నాయకులు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘాల జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో వివిధ సంఘాల బీసీ నాయకులు ముఖ్యమంత్రిని జూబ్లీహిల్స్ నివాసంలో కలిశారు. సంబంధిత చట్ట సవరణకు ఆర్డినెన్స్ జారీ చేసి బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న నిర్ణయంపై ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో ఆర్ కృష్ణయ్యతో పాటు రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ (టీజీఎండీసీ) చైర్మన్ ఈరవత్రి అనిల్, బీసీ సంఘాల ఇతర నాయకులు పాల్గొన్నారు.



జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem

# కోటి మంది మహిళలను కోటీశ్వరులని చెయ్యడమే ప్రజా ప్రభుత్వం యొక్క లక్ష్యం..





**మహిళాల అభ్యున్నతికి ప్రభుత్వం అందించే సహకారాలను అందరు సద్వినియోగం చేసుకోవాలి మహిళా స్వయం ఉపాధి సంఘాలకు రెండు కోట్ల నలభై లక్షల చెక్కు అందజేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి..**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాజీపేట్ ఫాతిమానగర్లోని బాలవికాస భవనంలో మెప్మా ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అదితిగా గౌరవ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హజరైయ్యారు, ఈ సందర్భంగా అయన మాట్లాడుతు కోటి మంది మహిళలను కోటీశ్వరులను చెయ్యడమే ప్రజా ప్రభుత్వం యొక్క లక్ష్యం అని ప్రభుత్వం మహిళా సాధికారాతకు కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రెండు కోట్ల నలభై లక్షలు చెక్కును స్వయం ఉపాధిత సంఘాలకు అందజేయ్యడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. యూనియన్ బ్యాంకు వారు ముందుకొచ్చి ఇలాంటి మంచి కార్యక్రమాలకు సహకారాన్నందించినందుకు వారిని అభినదించారు. ప్రజా పాలనలో ప్రతి మహిళా ఒక ఇందిరా గాంధీ లాంటి శక్తివంతమైన మహిళగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ నగర పాలక సంస్థ కమిషనర్ చాహత్ బాజ్ పై గారు, స్థానిక కార్పొరేటర్లు మానస రాంప్రసాద్, సర్తాజ్ బేగం,విజయశ్రీ రజలి, యూనియన్ బ్యాంకు అధికారులు, మెప్మా అధికారులు, మహిళా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఈస్ట్ జోన్ డిసిపి



**చెన్నారావుపేట, జై భీమ్ న్యూస్**

వరంగల్ జిల్లా చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ ను ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లోని పలు రికార్డులు పరిశీలించారు. స్టేషన్లో నమోదు అవుతున్న కేసుల వివరాలను అడిగి తెలుసుకు కేసులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరీక్షరించాలన్నారు

## విద్యార్థులు నాణ్యమైన పరిశోధనలు చేయాలి

**ప్రొఫెసర్ కుమార్ ఉస్మానియా యూనివర్సిటీ**




**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

విద్యార్థులు నాణ్యమైన పరిశోధనలు చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ సూచించారు. అప్పుడే ఆ పరిశోధనా ఫలాలు సమాజానికి ఉపయోగపడతాయని చెప్పారు. ఓయూ ఎకనామిక్స్ విభాగం, ఐసీఎస్ఎస్ఆర్ – ఎస్ఆర్సీ సంయుక్తంగా 'అకాడమిక్ రైటింగ్ ఇన్ సోషల్ సైన్సెస్ ఫర్ యంగ్ ఫ్యాకల్టీ, రీసెర్చ్ స్కాలర్స్' పై మూడు రోజుల వర్క్ షాప్ ను నిర్వహిస్తున్నారు. ఆర్ట్స్ కళాశాలలోని సెంటనరీ ఈ – క్లాస్ రూమ్ లో నిర్వహించిన ఈ వర్క్ షాప్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. సమాజ అభివృద్ధికి సామాజిక శాస్త్రాల పరిశోధనలు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. పరిశోధనల పట్ల విద్యార్థులకు ఆసక్తిని పెంపొందింపజేయాలని సూచించారు. ఇటువంటి వర్క్ షాప్ ల వలన పరిశోధక విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అభిప్రాయపడ్డారు. వర్క్ షాప్ నిర్వాహకులను అభినందించారు. రూ. 1.5 కోట్ల ప్రాజెక్టును సాధించిన ప్రొఫెసర్ సుధాకర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. దక్షిణ భారతదేశంలో సామాజిక శాస్త్రాల పరిశోధనల అభివృద్ధికి ఐసీఎస్ఎస్ఆర్ విశేషంగా కృషి చేస్తోందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాశిం, ఎకనామిక్స్ విభాగం హెడ్, వర్క్ షాప్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి సుధాకర్ రెడ్డి, కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎం రాములు తదితరులు పాల్గొన్నారు. 11ఓయూ3: కార్యక్రమంలో మాట్లాడుతున్న ఓయూ వీసీ ప్రొఫెసర్ కుమార్.

## విద్యార్థులకు షీ టీం సైబర్ క్రైమ్స్లపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన పోలీసులు

**గార్ల. జై భీమ్ న్యూస్**




మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకెన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు షీ టీం ఎస్సై సునంద మరియు గార్ల ఎస్సై రియాజ్ పాషా సంయుక్తంగా కలసి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. షీ టీం ఎస్ఐ సునంద మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు లోను కాకుండా ఉండాలని మైనర్లు 18 సంవత్సరాలు నిండకముందే డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాలకి గురి కావద్దని సూచించారు విద్యార్థులందరూ న్యూ క్రిమినల్ లా అండ్ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని అపరిచిత వ్యక్తులతో ఫోన్ కాల్స్ గాని వాట్సప్ కాల్ గాని మాట్లాడవద్దని అపరిచిత వ్యక్తులు కానీ అపరిచిత గ్రూపుల నుండి వచ్చినటువంటి లింకులను ఓపెన్ చేయవద్దని వివరిస్తూ ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి సమస్యను పరిష్కరించుకోవాలని దీనిలో భాగంగా మహిళలు ఆపద సమయంలో 100సేవలను లేదా షీ టీం నెంబర్కు సంప్రదించాలని వివరించారు.

## ఎంజీఎంలో మారిన మృతదేహం.. ఆగిన అంతిమ సంస్కారాలు

**వరంగల్ జై భీమ్ న్యూస్**

ఎంజీఎం మార్చురీ నుంచి వచ్చిన మృతదేహం మారడంతో రాయపర్తి మండలం మైలారంలో శుక్రవారం జరగాల్సిన అంతిమ సంస్కారాలు ఆగిపోయాయి. గ్రామానికి చెందిన గోక కుమారస్వామి (55) ఈ నెల 9న తొర్రూరులో ప్రమాదవశాత్తు గాయపడగా అక్కడి పోలీసులు చికిత్స నిమిత్తం ఎంజీఎంకు తరలించారు. గురువారం రాత్రి కుమారస్వామి మృతి చెందగా పంచనామా, పోస్టుమార్టం అనంతరం కుటుంబీకులకు శుక్రవారం వేరొక మృతదేహం అప్పగించారు. దీంతో దహన సంస్కారాలు ఆగిపోయాయి.

## ఘనంగా డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

బిఆర్ఎస్వి కేయూ ఇంచార్జ్ డాక్టర్ జెట్టి రాజేందర్ ఆధ్వర్యంలో డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం కాకతీయ విశ్వవిద్యాలయంలో భారత రాష్ట్ర సమితి కాకతీయ విశ్వవిద్యాలయంలో జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు కాకతీయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలోని గ్రంథాలయంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బి ఆర్ఎస్వి సీనియర్ నాయకులు డాక్టర్ పాలమాకుల కొమురయ్య మరియు డాక్టర్ ఆరూరి రంజిత్ కుమార్ పాల్గొని మొక్కలు నాటడం జరిగింది. పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ప్రజాక్షేత్రంలో ప్రజలకు మరింత సేవ చేయాలని ఆయనకు భగవంతుడు మరింత ఆయురారోగ్యాలు అందించాలని కోరుకుంటూ ఎమ్మెల్యే గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది .ఇట్టి కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం బి ఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కందికొండ తిరుపతి, కేయూ నాయకులు సురేష్, ప్రవీణ, రాజేష్, రాకేష్ అనిల్ కుమార్, సునీల్ కుమార్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## వైన్ షాప్ చోరీ కేసులో నిందితులు అరెస్ట్

**పర్వతగిరి, జై భీమ్ న్యూస్**

పర్వతగిరి మండలం ఏనుగల్లు గ్రామంలోని రాజన్న వైన్స్ లో ఇటీవల జరిగిన దొంగతనం ను పర్వతగిరి పోలీసులు ఛేదించారు నిందితులు అయినటువంటి నాంపల్లి లక్ష్మణ్ మేకల అనుదీప్ గాజ నాగచైతన్య మరియు నలుగురు మైనర్లను పట్టుకొని వారి వద్ద నుండి 20వేల రూపాయల నగదును 4 సెల్ ఫోన్లు రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనపరచుకొని రిమాండ్ కు పంపించడం జరిగిందని పర్వతగిరి ఎస్సై ప్రవీణ్ ప్రకటనలో తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





## తప్పిపోయిన బాలికను తిరిగి తల్లిదండ్రులకు అప్పగించిన సుబేదారి పోలీసులు



**హనుమకొండ, జై భీమ్ న్యూస్**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా తాడిచర్ల మండలంకి చెందిన ఉల్లిగంటి శ్రీ నిత్య హనుమకొండ హంటర్ రోడ్డులో ఉన్నటువంటి సోషల్ వెల్ఫేర్ లో ఐదవ తరగతి చదువుకుంటూ ఈరోజు మధ్యాహ్నం సుమారు రెండు గంటల సమయంలో హాస్టల్లో కనిపించకపోయేసరికి నిర్వహించే జూనియర్ అసిస్టెంట్ బైరి ఉమా ఎంత వెతికినా కనిపించకపోయేసరికి సుబేదారి ఇన్స్పెక్టర్ రంజిత్ కుమార్ కి ఫిర్యాదు చేయగా వెంటనే శ్రీ రంజిత్ కుమార్ తన సిబ్బందితో కలిసి సీసీ కెమెరాలు పరిశీలించగా పద్మాక్షమ్మ గుట్ట దగ్గర ఉందని తెలుసుకుని శ్రీ నిత్యను పట్టుకుని పోలీస్ స్టేషన్ కు ఇసుక వచ్చి తమ తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది.

## విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తికి మూడు రోజులు జైలు శిక్ష విధించిన కోర్ట్




**వర్ధన్నపేట. జై భీమ్ న్యూస్**

వర్ధన్నపేట మండలం పట్టణ కేంద్రంలో ఎస్సై రాజు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వర్తిస్తుండగా జఫర్గడ్ మండలానికి చెందిన మారేపల్లి శంకర్ మద్యం మత్తులో డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తున్నప్పుడు పోలీసులను ఇబ్బంది పెడుతూ దుర్భసలాడుతూ దురుసుగా ప్రవర్తించడం జరిగింది ఈ కేసు విషయంలో నిందితుడైనటువంటి మారేపల్లి శంకర్ కు వరంగల్ కోర్ట్ మూడు రోజులు జైలు శిక్ష విధించగా నిందితుడిని హుజురాబాద్ జైలుకు తరలించడం జరిగింది పోలీసులతో దురుసుగా ప్రవర్తించిన కఠిన చర్యలు తీసుకుంటామని వర్ధన్నపేట పోలీసులు హెచ్చరించడం జరిగింది.


# ఈ నీరు అమృతంతో సమానం!

ప్రస్తుత కాలంలో మారుతున్న ఆహారపు అలవాట్లు, మారుతున్న జీవనశైలి వల్ల శరీరంలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. వాటిలో ముఖ్యంతో వయసుతో సంబంధం లేకుండా వచ్చే స్థూలకాయం ఒకటి. ఊబకాయాన్ని తగ్గించుకోవడానికి మంచి ఆహారం, వ్యాయామమే మార్గం. అంతేకాకుండా కొన్ని ఇంటి చిట్కాలను పాటించడం వల్ల బరువు తగ్గొచ్చని మన పెద్దలు చెబుతున్నారు. బరువు తగ్గడానికి, ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఈ నీటిని తాగితే.. నిమ్మ, తేనె: ఒక గ్లాసు నీటిలో సగం నిమ్మకాయ, ఒక చెంచా తేనె, చిటికెడు ఎండుమిర్చి వేసి తినాలి. నల్ల మిరియాలలో పైపెరిన్ అనే మూలకం ఉంటుంది. ఇది శరీరంలో కొత్త కొవ్వు కణాలు పేరుకుపోవడానికి అనుమతించదు. నిమ్మకాయలో ఉండే ఆస్కార్బిక్ యాసిడ్ శరీరంలోని కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. శరీరం నుండి విషపూరిత మూలకాలను తొలగించడంలో సహాయపడుతుంది. సోంపు నీరు: 6-8 సోంపు గింజలను ఒక కప్పు నీటిలో ఐదు నిమిషాలు మరిగించాలి. దీన్ని వడపోసి ఉదయం ఖాళీ కడుపుతో వేడి వేడిగా తాగాలి. ఇది అధిక ఆకలి సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది. అంతేకాకుండా తినాలనే కోరికను తగ్గిస్తుంది. ఇది శరీరంలోని మురికిని శు భ్రపరుస్తుంది. మూత్రవిసర్జన, చెమట అధికంగా వచ్చేలా ప్రేరేపిస్తుంది. జీలకర్ర నీరు: జీలకర్ర నీటిని తాగడం వల్ల స్థూలకాయం త్వరగా తగ్గుతుంది. ఇందులో క్యుమినాల్డిహైడ్, థైమోక్వినోన్ వంటి సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి. ఆర్థరైటిస్ , కీళ్ల నొప్పులు వంటి పరిస్థితులు ఉంటే, చికాకు, వాపును తగ్గించడంలో జీలకర్ర నీరు ప్రభావవంతంగా ఉంటుంది. మెంతి గింజల నీరు: మెంతి నీరు తాగడం వల్ల స్థూలకాయం తగ్గడమే కాకుండా మధుమేహాన్ని అదుపులో ఉంచుతుంది. రక్తంలో గ్లూకోజ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో మెంతులు సహకరిస్తాయి. మెంతి నీటిని తయారు చేయడానికి, ముందుగా 1 టీస్పూన్ మెంతి గింజలను 1 గ్లాసు నీటిలో రాత్రంతా నానబెట్టండి. దీని తరువాత, ఉదయం నిద్రలేచిన తర్వాత, ఈ నీటిని వడపోసి ఖాళీ కడుపుతో తాగాలి.



# గుండెపోటుకు గురికాకూడదనుకునే వారు వీటిని అలవాటు చేసుకోవాల్సిందే

ప్రస్తుత రోజుల్లో గుండెపోటు అనేది సర్వసాధారణమైపోయింది. ఇంతకుముందు ఈ సమస్య పెద్దవారిలో మాత్రమే కనిపించేది. కానీ, ఇప్పుడు యువత కూడా దీని బారిన పడుతున్నారు. ఎవరైనా డ్యాన్స్ చేస్తున్నప్పుడు, లేదా ఏదైనా పనిచేస్తున్నప్పుడు, మాట్లాడుతున్నప్పుడు ఎవరైనా పడిపోయారని మీరు తరచుగా వినే ఉంటారు. అలాంటి వారు కార్డియాక్ అరెస్ట్ కారణంగా మరణిస్తారు. వీటన్నింటికీ ప్రధాన కారణం ధమనులలో ఫలకం అడ్డుపడటం. దీని కారణంగా రక్తం గుండెకు చేరదు. శరీరంలో ఆక్సిజన్ కొరత ఉంటుంది. ఈ పరిస్థితిలో గుండెపోటు లేదా గుండె ఆగిపోయే ప్రమాదం పెరుగుతుంది. ఈ పరిస్థితులన్నింటినీ నివారించడానికి, మీ జీవనశైలిలో కొన్ని మార్పులు అవసరం. అందుకోసం ఈ అలవాట్లను అలవాటు చేసుకోండి. కొలెస్ట్రాల్ లేదా ఫలకం ధమనులను అడ్డుకోవడం వల్ల గుండెపోటు లేదా కార్డియాక్ అరెస్ట్ సంభవిస్తుంది. కొలెస్ట్రాల్ పెరగడానికి అతి పెద్ద కారణం అనారోగ్యకరమైన ఆహారం. ఈ పరిస్థితిలో, మీరు గుండె సంబంధిత సమస్యలను నివారించాలనుకుంటే ఈ రోజు నుండి అనారోగ్యకరమైన ఆహారం లేదా ప్రాసెస్ చేసిన, ప్యాక్ చేసిన ఆహారాన్ని తినడం మానేయండి. వాటికి బదులుగా పచ్చి ఆకు కూరలు, పప్పులు, తృణధాన్యాలు, తాజా పండ్లు, గుడ్లు వంటి తాజా ఇంట్లో తయారు చేసిన ఆహారాన్ని తినండి. ధమనులలో ఫలకం పేరుకుపోకుండా నిరోధించడానికి, మీరు రోజూ వ్యాయామం చేయడం ముఖ్యం. ప్రతిరోజూ కనీసం అరగంట పాటు వ్యాయామం చేయాలి. దీని కోసం ప్రతిరోజూ సైకిల్, ఈత, పరుగు, నడక, శక్తి శిక్షణ చేయండి. ధూమపానం ఊపిరితిత్తులకు మాత్రమే హాని చేస్తుందని అనుకుంటే అది తప్పు. అది గుండెకు కూడా హాని చేస్తుంది. సిగరెట్ పొగ నుండి విడుదలయ్యే రసాయనాలు ధమనులలో పొరను ఏర్పరుస్తాయి. దీని వలన ధమనులు నిరోధించబడతాయి. ఈ రోజుల్లో, ఒత్తిడి అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగంగా మారుతోంది. ఇది ధమనులలో వాపును కలిగిస్తుంది. దీని వలన ధమనులు ఉబ్బడం అలాగే నిరోధించబడతాయి. ఒత్తిడి కారణంగా శరీరంలో 1500 రసాయనాలు విడుదలవుతాయని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. ఈ పరిస్థితిలో, ఒత్తిడిని నియంత్రించడానికి ప్రశాంతంగా ఉండండి. కోపం తెచ్చుకోకండి. ప్రతిరోజూ యోగా, ప్రాణాయామం, ధ్యానం చేయండి. మీరు మీ హృదయాన్ని ప్రేమిస్తే మద్యానికి దూరంగా ఉండండి. ఆల్కహాల్ కొలెస్ట్రాల్, రక్తపోటు రెండింటినీ పెంచుతుంది. కాబట్టి, గుండె ఆరోగ్యంగా ఉండటానికి దాని వినియోగాన్ని నివారించండి. మీ బరువును అదుపులో ఉంచుకోండి. అధిక బరువు కొలెస్ట్రాల్, అధిక రక్తం, అధిక షుగర్‌కి అతి పెద్ద కారణంగా పరిగణించబడుతుంది. కాబట్టి దానిని అదుపులో ఉంచండి. దీని కోసం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. అలాగే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి.




# అలాంటివారు ఈ పండు తినకండి!

జామ పండు.. పేదల ఆపిల్ గా పేరు దక్కించుకున్న జామ పండు అన్ని సీజన్లో విరివిగా లభిస్తుంది. దానిమ్మ పండ్లతో పోల్చుకుంటే ఖర్చు కూడా చాలా తక్కువ. చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు కూడా జామ పండును ఎంతో ఇష్టంగా తింటారు. జామపండు పోషకాలకు నిలయం అని చెప్పవచ్చు. ఇకపోతే జామ పండు తినడం వల్ల శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కూడా లభిస్తాయి.. అయితే కొంతమందికి జామపండు పడదు. కొంతమందికి సైడ్ ఎఫెక్ట్స్ కూడా వస్తాయి. ఇంకొంతమంది ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఇకపోతే ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నవారు జామ పండు తినకూడదో ఇప్పుడు చూద్దాం. జామ పండు చలికాలంలో తింటే బోలెడు ప్రయోజనాలు కలుగుతాయి. ఇందులో ఉండే విటమిన్ సి ఇమ్యూనిటీ పవర్ ను పెంచుతుంది. జామ పండు తినడం వల్ల రక్తపోటు తగ్గడంతో పాటు గుండె ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. జామ పండులో ఉండే విటమిన్ ఏ కంటి ఆరోగ్యాన్ని పెంచుతుంది. అలాగే శరీరానికి కావలసిన విటమిన్ డి కూడా లభిస్తుంది. ఇన్ని పోషకాలు ఉన్న జామ పండు కి కొంత మంది దూరంగా ఉండాలి. అలర్జీ సమస్యలతో బాధపడేవారు జామపండు తినకపోవడం మంచిది. అలాగే చర్మవ్యాధులు, శ్వాసకోశ వ్యాధులతో బాధ పడే వారు కూడా జామపండు తినకూడదు. జామ పండు తింటే చర్మం పై దద్దుర్లు, మంట, వాపు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి సమస్యలు ఉన్నవారు జామపండుకు దూరంగా ఉండటమే మేలు అని నిపుణులు చెబుతున్నారు. అలాగే గ్యాస్ట్రిక్, ఎసిడిటీ వంటి సమస్యలు ఉన్నవారు కూడా జామ పండుకు దూరంగా ఉండాలి. జామ పండు జీర్ణం అవ్వడానికి ఎక్కువ సమయం పడుతుంది కాబట్టి జీర్ణ సంబంధిత సమస్యలు ఉన్నవారు కూడా జామ పండుకు దూరంగా ఉండటమే మంచిది.



## పడుకునే ముందు వాము నీటిని తాగితే ఇన్ని లాభాలా?



వామును మెత్తటి పౌడర్‌గా చేసుకుని నిల్వ చేసుకోవాలి. పంటి నొప్పితో ఇబ్బంది పడుతున్నవారు.. అర టీ స్పూన్ వాము పౌడర్, కొద్దిగా ఆలివ్ ఆయిల్, గోరువెచ్చని నీటితో కలిపి తాగితే, పంటి నొప్పిని తగ్గిస్తుంది. అంతేకాదు..నోటి దుర్వాసన కూడా దూరమవుతుంది. గోరువెచ్చని నీటిలో వాము పౌడర్ కలిపి తాగడం వల్ల నెలసరి సమయంలో మహిళలు ఎదుర్కొనే తిమ్మిర్లు, కడుపు నొప్పిని దూరం చేస్తుంది. పొత్తి కడుపు తగ్గుతుంది. ఇలా క్రమంగా వాము వాటర్ తాగుతూ ఉంటే.. బరువు కూడా తగ్గుతారు. ఇందుకోసం వాము పొడి లేదంటే, వాముని నేరుగా కూడా తీసుకోవచ్చు. వాములో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. అందువల్ల శ్వాస కోస వ్యాధులు రాకుండా ఉంటాయి. ఒక వేళ జలుబు, దగ్గు, కఫం లాంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ నీటిని తాగడం వల్ల అవి తగ్గుముఖం పడతాయి. రాత్రి పడుకునే ముందు ఇలా గోరువెచ్చని నీటిలో వాము పౌడర్‌ని కలిపి తాగడం వల్ల జీర్ణ సమస్యలు దూరమవుతాయి. సాధారణంగా కడుపు ఉబ్బరం, త్రేన్పులు, జీర్ణ సమస్యల్ని దూరం చేయడంలో ఈ వాము వాటర్ బాగా హెల్ప్ చేస్తాయి. వాముని కప్పున్నర నీటిలో వేసి మరిగించి కప్పు అయ్యే వరకూ ఉంచాలి. దీనిని ఫిల్టర్ చేసి రెగ్యులర్‌గా తీసుకుంటే బరువు తగ్గుతారు. పిల్లలకు అరుగుదల సరిగ్గా లేకపోయినా, పెద్దలు గ్యాస్ లాంటి వాటితో బాధ పడుతున్నా వాము ఔషధంగా పనిచేస్తుంది. వాముతో జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేస్తుంది.

## గట్టమ్మ వద్ద గంజాయి అమ్ముతున్న యువకుడు పట్టివేత

**ములుగు, జై భీమ్ న్యూస్**





ములుగు ఎస్సై వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో ఘట్టమ్మ దేవాలయం వద్ద వాహన తనిఖీలు నిర్వహించుచుండగా యువకుడు హెచ్‌ఎఫ్ డీలక్స్ బండిపై ములుగు వైపు వస్తూ, వాహన తనిఖీ నిర్వహిస్తున్న పోలీసులను చూసి బండి వెనుకకు తిప్పి పారిపోవుటకు ప్రయత్నించగా, వెంటనే అప్రమత్తమమైన పోలీసులు అట్టి వ్యక్తినీ పట్టుకొని, ఎందుకు పారిపోతున్నామని విచారించి అతనిని పూర్తిగా తనిఖీ చేయగా అతని వద్ద 1కేజీ ఎండు గంజాయి లభించినది. వెంటనే యువకుడ్ని . వెంటనే ఇద్దరు పంచులను సమక్షం లో పంచనామా నిర్వహించి, యువకుడిని గంజాయిని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేయడం జరిగింది అనంతరం అట్టి యువకుడు మైనర్ అయినందున జువనైల్ హోమ్ కు తరలించామని ములుగు ఎస్సై వెంకటేశ్వరరావు ప్రకటనలో తెలియజేయడం జరిగింది.

## పర్వతగిరి మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**పర్వతగిరి, జై భీమ్ న్యూస్**



పర్వతగిరి మండలం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పర్వతగిరి ఎస్సై ప్రవీణ్ మండల ప్రజలకు తెలియజేయడం జరిగింది నెక్కొండ మండలంలోని పనికిరా గ్రామంలో ఒంటరిగా ఉన్న మహిళ ఇంటిలోకి వెళ్లి మెడపై కత్తి పెట్టి ఆమె చెవికున్న కమ్మలు బీరువా తీసి బంగారు నగలు ఇద్దరు గుర్తుతెలియని దుండగులు ముఖానికి మాస్క్ ధరించి చేతులకు గ్లౌజ్ పెట్టుకొని ఎత్తుకెళ్లడం జరిగింది కావున పర్వతగిరి మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ ప్రవీణ్ తెలియజేయడం జరిగింది.

## ఒంటరి మహిళలకు పోలీసుల చేయూత



**వెంకటాపూర్. జై భీమ్ న్యూస్**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం లక్ష్మీదేవి పేట గ్రామానికి చెందిన నిరుపేద మహిళ ఎండి రజియా ఇటీవల కొంత కాలంలో తన కుమారుడు చనిపోగా నిరుపేద మహిళ అయినటువంటి ఎండి రజియను గుర్తించి ములుగు జిల్లా డి.ఎస్.పి రవీందర్ ఆధ్వర్యంలో 25 కేజీల బియ్యం 2000 రూపాయల నగదును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ ఎస్ఐ పాల్గొనడం జరిగింది.

## పరామర్శల పేరుతో జగన్ దండయాత్ర

**మంత్రి సత్యకుమార్ యాదవ్ విమర్శలు**

**శ్రీసత్యసాయి,జులై11(జై భీమ్ న్యూస్):**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ పర్యటనలపై ఏపీ మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.. శ్రీ సత్యసాయి జిల్లా పర్యటనలో మీడియాతో మాట్లాడిన ఆయన.. వైఎస్ జగన్ పరామర్శ పేరుతో దండయాత్రలు చేస్తున్నారని విమర్శించారు.. పోలీసులు రక్షణ ఇవ్వకపోతే ఇవ్వలేదంటారు.. ఎక్కువ మంది పోలీసులను పెడితే.. 2 వేల మంది పోలీసులను పెట్టారని మళ్లీ ఇప్పుడు కామెంట్ చేస్తున్నారని ఫైర్ అయ్యారు.. 500 మందితో వెళ్లి రైతులను పరామర్శించాలని వైఎస్ జగన్‌కు చెప్పాం.. కానీ, ఆయన చేసింది ఏంటి? అంటూ మండిపడ్డారు. గత ఐదేళ్లలో రైతులు గురించి ఏ రోజైనా పట్టించుకున్నారా..? అని వైఎస్ జగన్‌ను నిలదీశారు మంత్రి సత్యకుమార్ యాదవ్.. 250 కోట్ల రూపాయలు మామిడి రైతుల కోసం ఈ ప్రభుత్వం కేటాయించిందని స్పష్టం చే శారు.. గతంలో ధరల స్థిరీకరణ నిధి అని ఏం చేశారు? అని ప్రశ్నించిన ఆయన.. వైఎస్ జగన్ రైతుల గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్టు-గా ఉంది అంటూ మండిపడ్డారు.. అసలు, గత ఐదేళ్లలో ధర్మవరం మున్సిపాలిటీ-గురించి పట్టించుకున్న పాపాన పోలేదని దుయ్యబట్టారు.. గత ప్రభుత్వంలో కేవలం వైసీపీ వారికి మాత్రమే లబ్ధి చేశారని ఆరోపించారు మంత్రి సత్యకుమార్ యాదవ్..

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE



# సాయిపల్లవి సీతకి సరిపోదంటూ విమర్శలు

ఇండియన్ సినిమా హిస్టరీలో భారీ బడ్జెట్ తో రాబోతోంది రామాయణ మూవీ. రణ్ బీర్ కపూర్ రాముడిగా, యష్ రావణుడిగా, సాయిపల్లవి సీతగా కనిపిస్తున్నారు. నితేష్ తివారీ డైరెక్షన్ లో వస్తోంది. దాదాపు రూ.900 కోట్ల బడ్జెట్ తో ఈ సినిమాను బాలీవుడ్ నిర్మాతలతో కలిసి అల్లు అరవింద్ నిర్మిస్తున్నారు. ఇంత వరకు బాగానే ఉంది. కానీ సాయిపల్లవిని పనిగట్టుకుని కొందరు నార్త్ యూట్యూబ్ ఛానెళ్లు, కొందరు బాలీవుడ్ మీడియా వాళ్లు ట్రోల్స్ చేస్తున్నారు. సాయిపల్లవి సీత పాత్రకు సరిపోదంటూ తెగ పోస్టులు పెడుతున్నారు. కాజల్ రావణుడి భార్యగా, రకుల్ శూర్పనకగా నటిస్తున్నారంటూ ఒక ప్రచారం అయితే నడుస్తోంది. దీంతో కాజల్ లాంటి అందమైన భార్య ఉండగా రావణుడు అందంగా లేని సాయిపల్లవి కోసం పరితపించడం ఏంటని వెకిలి పోస్టులు పెట్టేస్తున్నారు. పైగా గో వధ చేసే వారిపై గతంలో సాయిపల్లవి సానుభూతి చూపించింది కాబట్టి ఆమెను సీత పాత్రకు తీసుకోవడం ఏంటని ట్రోల్స్ చేస్తున్నారు. కానీ సాయిపల్లవి సీత పాత్రకు న్యాయం చేస్తుందని ఆమె ఫ్యాన్స్ అంటున్నారు. ఎందుకంటే సీతమ్మ పాత్రలో చేయాలంటే అద్భుతమైన నటన వచ్చి ఉండాలని.. అది సాయిపల్లవికే ఉందంటున్నారు. పైగా ఇతర హీరోయిన్లలాగా సాయిపల్లవి ఎలాంటి ఎక్స్ పోజింగ్, బోల్డ్ పాత్రలు చేయలేదని.. కాజల్, రకుల్ అలాంటి పాత్రలు చేశారని చెబుతున్నారు. సీతమ్మ పాత్రలో చేయడానికి ఉండాల్సిన అన్ని అర్హతలు సాయిపల్లవికి ఉన్నాయంటున్నారు. అందం ముఖ్యం కాదని.. అభినయమే ముఖ్యం అంటూ ఆమెకు మద్దతు ఇస్తూ నార్త్ మీడియాను ఏకి పారేస్తున్నారు.



# పెళ్లంటే జీవితకాలపు బాధ్యత

**నటి శృతిహాసన్ ఆసక్తికర విషయాలు వెల్లడి**

తన వ్యక్తిగత విషయాల గురించి ఎప్పుడూ అభిమానులతో పంచుకునే నటి శ్రుతి హాసన్ పెళ్లి విషయంలోనూ ఆసక్తికర విషయాలను వెల్లడించారు. పెళ్లిపై తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. వివాహం అనే ఆలోచన కూడా తనకు భయాన్ని కలిగిస్తుందన్నారు. నాకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడానికి జీవితమంతా కష్టపడ్డాను. ఆ గుర్తింపును ఓ కాగితం ముక్కతో ముడిపెట్టాలనే ఆలోచన కూడా భయంకరంగా అనిపిస్తుంటుంది. వివాహ బంధాన్ని.. ఆ వ్యవస్థలో ఉన్న విలువలను నేను గౌరవిస్తాను. కానీ, వాటిని ధ్రువీకరించడానికి ఓ చట్టపరమైన కాగితం అవసరం లేదని నా అభిప్రాయం. నా జీవితంలో ఒకసారి నేను వివాహానికి చాలా దగ్గరగా వెళ్లాను. కానీ, అది ముడి పడలేదు. ఇద్దరు మనుషులు ఒక్కటవ్వాలంటే వారి అభిప్రాయాలు కలవాలి. అయినా, పెళ్లి అనేది ఇద్దరు వ్యక్తులకు సంబంధించిన విషయం కాదు. అది జీవితకాలపు బాధ్యతని అన్నారు. మరికొన్ని రోజుల్లో 'కూలీ'తో పలకరించనున్న ఆమె.. ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు వెల్లడించారు. రజనీకాంత్‌తో కలిసి వర్క్ చేసిన అనుభవంతో పాటు తన కెరీర్ గురించి మాట్లాడారు. పవన్ కల్యాణ్ హీరోగా వచ్చిన 'గబ్బర్ సింగ్'లో అవకాశం వచ్చినప్పుడు కొన్ని కారణాల వల్ల నేను నటించలేనని చెప్పాను. హరీశ్ శంకర్ నన్ను ఒప్పించారు. ఆ పాత్రలో నన్ను కాకుండా మరో నటిని ఊహించుకోలే నన్నారు. కానీ, ఆ సినిమా నా కెరీర్ మొత్తాన్ని మార్చేసింది. నేను నటించిన ఎన్నో సినిమాలు మంచి సక్సెస్‌ను సాధించినప్పటికీ తొలి విజయాన్ని ఇచ్చింది మాత్రం తెలుగు పరిశ్రమే. పవన్ ఎప్పుడూ వ్యవసాయం గురించి, గ్రామీణ ప్రాంతాల్లో ఉండే వారి గురించే మాట్లాడుతుండేవారు. ఆయనకు రాజకీయ రంగం కూడా సరిపోతుంది.మా నాన్న, రజనీకాంత్ ఇద్దరూ తమిళ ఇండస్ట్రీక్రి రెండు కళ్ల లాంటి వాళ్లు. రజనీకాంత్ సూపర్ స్టార్. ఇన్ని రోజులు మా నాన్న దృష్టికోణంలోనే ఆయన నాకు తెలుసు. 'కూలీ' సినిమాలో ఆయనతో వర్క్ చేస్తున్నప్పుడు పూర్తిగా తెలుసుకున్నాను. సెట్‌లో ఎంతో యాక్టివ్‌గా ఉంటారు. తన చుట్టూ ఉండేవాళ్లు కూడా సంతోషంగా ఉండాలని కోరుకుంటారు. ఆయన ఎనర్జీకి ఎవరూ సరితూగరు. ఆయనతో కలిసి నటించే అవకాశం వచ్చినందుకు ఎంతో ఆనందంగా ఉంది. ఇండస్ట్రీలో ఎంతోమంది గొప్ప నటులు ఉన్నారు. ఎవరి ప్రత్యేకతలు వారికి ఉంటాయి. అమితాబ్ బచ్చన్ , కమల్ హాసన్, రజనీకాంత్.. వీరందరినీ ఒకరితో ఒకరిని పోల్చలేం అని శ్రుతి వివరించారు.




# 18నుంచి అమెజాన్ ప్రైమ్‌లోకి కుబేర

శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ధనుష్, నాగార్జున, రష్మిక ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'కుబేర' ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా జులై 18 నుంచి స్ట్రీమింగ్ కానుంది. గత కొన్ని రోజులుగా దీని ఓటీటీ- విడుదలపై ఎన్నో వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. వాటికి చెక్ పెడుతూ.. తాజాగా ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ అమెజాన్ ఓ పోస్టర్ విడుదల చేసింది. దేశంలోనే అత్యంత సంపన్నుడైన గ్లోబల్ ఎంటర్‌ప్రైజెస్ సీఈవో నీరజ్ మిత్ర (జిమ్ సర్బ్) ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిగా నిలవాలని కలలు కంటుంటాడు. ఆ కల కోసం ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సాగర్ ప్రాజెక్ట్‌ను వినియోగించుకోవాలనుకుంటాడు. రూ.లక్ష కోట్ల డీల్ కుదుర్చుకుంటాడు. ఆ మొత్తం డబ్బులో రూ.50 వేల కోట్లు బ్లాక్‌లో.. మిగిలిన డబ్బు వైట్‌లో ఇవ్వాలని నీరజ్‌కు సిద్ధప్ప షరతు విధిస్తాడు. ఈ పనిని సమర్థంగా చేయడం కోసం జైల్లో ఉన్న మాజీ సీబీఐ అధికారి దీపక్ తేజ్ (నాగార్జు)ను బయటకు తీసుకొస్తాడు. ఈ పని కోసం దీపక్ బిచ్చగాళ్లను ఎంచుకుంటాడు. ఈ పని పూర్తి కాగానే ఆ నలుగురు బిచ్చగాళ్లను చంపేయాలని నీరజ్ ప్లాన్ చేయగా.. వారిలో ఒకడైన దేవా (ధనుష్) తప్పించుకుంటాడు. మరి వీళ్ల చేతికి దేవా దొరికాడా? తన ఖాతాలో ఉన్న వేల కోట్ల డబ్బును దేవా ఏం చేశాడన్నది మిగిలిన కథ. శేఖర్ కమ్ముల మూవీ కావడంతో ఆసక్తి పెరిగింది. అయితేఅనుకున్నంతగా ఇది సక్సెస్ సాధించలేదన్నది వేరు విషయం.

# తమన్ స్టూడియోలో ప్రభాస్ సందడి

**రాజాసాబ్సాంగ్స్ కంపోజింగ్‌పై ఆసక్తి**

రెబల్ స్టార్ ప్రభాస్, మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా 'ది రాజా సాబ్'. హారర్, కామెడీ, రొమాంటిక్ కథాంశంతో రానున్న ఈ సినిమాలో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిధిలు హీరోయిన్లుగా నటిస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను పీపుల్స్ మీడియా ఫ్యాక్టరి బ్యానర్ పై విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. తాజాగా రెబల్ స్టార్ ప్రభాస్ తమన్ మ్యూజిక్ సిట్టింగ్స్ లో దిగిన ఫోటో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అయితే తమన్ అందించిన సాంగ్స్ ప్రభాస్ కు నచ్చలేదని అందుకే స్వయంగా డార్లింగ్ దిగాడని కెమెంట్స్ చేస్తున్నారు ఫ్యాన్స్. వాస్తవానికి రాజాసాబ్ సినిమాకు తమన్ ఎప్పుడో సాంగ్స్ కంపోజ్ చేసి ఇచ్చేసాడు. అందులో కొన్ని సాంగ్స్ ను షూట్ కూడా చేసారు. ఆ తర్వాత స్క్రిప్ట్ లో వచ్చిన కొన్ని మార్పుల కారణంగా ముందు కంపోజ్ చేసిన సాంగ్స్ అన్నిటిని పక్కన పెట్టేసారు. ఇప్పుడు మరలా తమన్ తో సాంగ్స్ ను కంపోజ్ చేపిస్తున్నారు. తమన్ అందుకోసం వర్క్ స్టార్ట్ చేసాడు. ఈ నేపథ్యంలోనే తమన్ స్టూడియోకు ప్రభాస్ వెళ్లి సరదాగా కాసేపు ఉండి వచ్చాడు. అంతే తప్ప వర్క్ నచ్చక కాదు. తమన్ సాంగ్స్ ఫినిష్ చేసాక సాంగ్స్ షూట్ చేసేందుకు షెడ్యూల్ ఎ÷-లాన్ చేస్తున్నారు మేకర్స్. తమన్ వర్క్ పట్ల మారుతీ చాలా అండ్ టీ-మ్ హ్యాపీ గా ఉన్నారు. జెట్ స్పీడ్ లో జరుగుతున్న రాజాసాబ్ ఈ ఏడాది డిసెంబర్ 5న థియేటర్స్ లో అడుగుపెట్టనున్నాడు.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEE,TV.COM